


16వ పేజీలో..

# విద్య వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

బీబీనగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేసిందని, అందరూ సద్వినియోగం


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 23, ఆగస్టు 2025 | 16 పేజీలు




# ఎదురు చూపులేనా?

ప్రభాతవార్త -భువనగిరి : అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక క్షేత్రంగా, అద్భుతమైన ఆలయంగా రూపుదిద్దుకుంటున్న శ్రీ యాదగిరి లక్ష్మీనర్సింహస్వామి పుణ్య క్షేత్రానికి పాలక మండలి ఏర్పాటుపై నీలి నీడలు కమ్ముకున్నట్లు కన్పిస్తున్నాయి. గత 15 ఏళ్లుగా పుణ్యక్షేత్రం పాలనా వ్యవహారాలన్నీ అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రానికి పూర్తి స్థాయి పాలకమండలి లేకపోవడంతో భక్తులకు ఆశించిన స్థాయిలో సేవలు అందడం లేదన్న విమర్శలు లేకపోలేదు.

## యాదగిరిగుట్టకు టిటిడి తరహాలో పాలక మండలి నియామకం ఎప్పుడో..!?

- 15 ఏళ్లుగా అధికారుల చేతుల్లోనే పాలనా వ్యవహారాలు
- నెరవేరని ముఖ్యమంత్రి హామీ
- ఆశా వాహుల్లో సన్నగిల్లుతున్న ఆశలు

2లో..


# ట్యాంపరింగ్‌కు పాల్పడిన అదృశ్య వ్యక్తి ఎవరు?

## తప్పు చేసినవారిపై వేటు తప్పదా.....?

**అధికారులు సిబ్బంది సహకారం లేకుండా ట్యాంపరింగ్ ఎలా జరుగుతుంది....?**

హుజూర్నగర్ (గరిడేపల్లి), ప్రభాతవార్త : గరిడేపల్లి రెవెన్యూ కార్యాలయంలో అవినీతి బాగోతం మండలంలో సంచలనం సృష్టించింది.. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు రెవిన్యూ అధికారులు సిబ్బంది చేసిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి.... రెవిన్యూ కార్యాలయంలో అవినీతి లీల అంటూ పత్రికల్లో కథనాలు రావడంతో మండలంలోని పలువురు బాధితులు రెవెన్యూ కార్యాలయంలో పడిన ఇబ్బందులను బయటపెడుతున్నారు... దీంతో మండలంలోని వివిధ గ్రామాల్లో రెవిన్యూ కార్యాలయ అధికారులు చేసిన అవినీతి అక్రమాలు పై బాధితులు అనేకమంది బయటకు వస్తున్నారు.

కార్యాలయంలో జరిగిన ట్యాంపరింగ్ వ్యవహారం చివరకు అధికారులు, సిబ్బంది మెడకు చుట్టుకుంది.... ఈ సంఘటన ఎవరిని బలి చేస్తుందో, ఎవరిపై వేటుపడుతుందో అని సర్వత్ర చర్చ



- సంఘటనపై కలెక్టర్ సీరియస్
- విచారణ ప్రారంభించిన పోలీసులు
- పత్రికల్లో కథనాలు రావడంతో బయటపడుతున్న అవినీతి చిట్టా
- రేషన్ కార్డుల పేరుతో లక్షల రూపాయలు వసూలు .....?
- కిందిస్థాయి సిబ్బందితో పంచ నామా చేయించిన ఘనులు


2లో..

# ఉత్సవాల హడావుడి.. ఆరంభం

## వినాయక నవరాత్రుల వేడుకల నిర్వహణలో ఉత్సవ కమిటీలు

- విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి
- విద్యుత్తు కనెక్షన్ కు రూ.500 డిడి చెల్లించాలి
- అనుమతికి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు
- అవగాహన కల్పిస్తున్న పోలీస్ శాఖ అధికారులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) తెలుగు సంవత్సరంలో మొదటి పండుగ వినాయక చవితి తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత వరుస పండుగలు జరుపుకుంటారు. ఏ శుభ కార్యక్రమం నిర్వహించాలన్న ముందుగా విఘ్నేశ్వరుడు పూజ నిర్వహిస్తారు. ఆ తర్వాతనే మిగతా కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. ఎలాంటి విఘ్నాలు జరగకుండా తలపెట్టిన కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేయాలని ఉద్దేశంతో విఘ్నేశ్వర పూజకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఈ క్రమంలోనే



2లో..

## ఎదురు చూపులేనా..!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ పుణ్యక్షేత్రానికి చివరి సారిగా 2008లో పాలక మండలి ఏర్పడింది. ఏర్పడిన పాలక మండలి 2010 వరకు కొనసాగింది. అప్పటి నుంచి నేటి వరకు యాదాద్రి లక్ష్మీనర్సింహ స్వామి పాలన వ్యవహారాలన్నీ అధికారుల చేతుల్లోనే కొనసాగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్ట పాలకమండలి (వైటిడి) ఏర్పాటు చేయాలని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేశారు. గత ఏడాది లక్ష్మీనర్సింహస్వామి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న సిఎం ఆలయ సన్నిదిలోనే త్వరలోనే పాలక మండలి ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ప్రకటించారు. ఏడాది గడిచిపోతున్నా పాలక మండలి నియామకం నోచుకోకుండా పోతుండటంతో ఆశా వాహులు సైతం ఆశలు సన్నగిల్లుతున్నాయి. గత మార్చి మాసంలో టిటిడి తరహాలో యాదగిరిగుట్ట పాలక మండలి సభ్యులను ఏర్పాటు చేయడం జరుగుతుందని సాక్షాత్తు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను సైతం అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి ప్రకటించారు. పాలకవర్గ సభ్యుల పదవీ కాలం రెండేళ్ల పాటు ఉంటుందని, వారికి ఎటువంటి జీత భత్యాలు ఉండవని, టిఎ, డిఎలు మాత్రమే చెల్లింపులు ఉంటాయని ప్రకటించారు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న సందర్భంగా సిఎం చేసిన ప్రకటనకు టిటిడి స్థాయిలో పాలక మండలి ఏర్పాటు చట్ట సవరణ కోసం బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని దేవాదాయ శాఖా మంత్రి ప్రకటించారు. కొత్త చట్టం ప్రకారం ఆలయ కమిటీ చైర్మన్‌తో పాటు 18 మంది సభ్యులను నియమించడం జరుగుతుందన్నారు. ఇందులో ఫౌండర్ ట్రస్టు తో పాటు ఒక ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ, ఎస్టీ, ఎస్సీ, బిసి సభ్యులతో పాటు మరో 4 సభ్యులను నియమించనున్నారు. ఈ పాలక మండలిలో ఒకరు వంశ పారంపర్య ధర్మకర్త కాగా మిగిలిన 9 మందిని ప్రభుత్వం నామినేట్ చేయాల్సి ఉంది. వీరితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, దేవాదాయ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్, ఆలయ ఇఓ, వైటిడిఎ వైస్ చైర్మన్, ఆలయ స్థానాచార్యులు ఎక్స్ అఫియో సభ్యులుగా ఉంటారు. టిటిడి బోర్డు తరహాలో వైటిడిఎ బోర్డుకు ఐఎఎస్ అధికారిని ఈఓగా నియమించేందుకు నిండు అసెంబ్లీలో మంత్రి స్పష్టమైన ప్రకటన చేసి సరిగ్గా ఐదు మాసాలు గడిచిపోతున్నా నేటికీ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీతో పాటు నిండు సభలో సాక్షాత్తు ఆశాఖకు చెందిన మంత్రి ప్రకటన చేసినా నేటికీ కార్యరూపం దాల్చే దిశగా అడుగులు పడటం లేదు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం పాలక మండలి ఏర్పాటు ప్రకటనపై ఆశలు పెంచుకున్న ఆశా వాహులు సైతం ప్రభుత్వం నుంచి నెలలు గడిచిపోతున్నా విధి విధానాలు ఖరారు కాకపోవడంతో తీవ్ర నురుస్సాహానికి లోనౌతున్నారు. రోజు రోజుకు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నా పుణ్య క్షేత్రానికి పూర్తి స్థాయిలో పాలక మండలి లేకపోవడంతో భక్తులకు సేవలు అందడం లేదన్న విమర్శనలు బలంగా వినిపిస్తున్నాయి. సాక్షాత్తు సిఎం స్పష్టమైన ప్రకటన చేసి ఏడాది గడిచిపోతున్నా, అందుకు సంబంధించిన శాఖా మంత్రి అసెంబ్లీ సాక్షిగా స్పష్టమైన ప్రకటన చేసినా నేటికీ పాలక మండలి ఏర్పాటుపై ప్రభుత్వం నుంచి స్పష్టత కరువైంది.

## ఉత్సవాల హడావుడి ఆరంభం

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులను అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. వినాయక చవితి పండుగకు మరో నాలుగు రోజులు మాత్రమే వ్యవధి ఉన్నది. ఈనెల 27న వినాయక చవితి పర్వదినం జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. నవరాత్రి వేడుకలను నిర్వహించేందుకు గాను ఉత్సవ కమిటీలను గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్నారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకునేందుకుగాను విగ్రహాలను గ్రామాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. ముందుగా అనుమతులు తీసుకున్న తర్వాతే గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి. ఈ మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉత్సవ కమిటీలతో సమావేశాలను నిర్వహించి నియమ నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. 500 రూపాయలు డిడి చెల్లిస్తేనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు గ్రామాల్లో విద్యుత్ శాఖ సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు తెలియజేస్తున్నారు. ఉత్సవాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు కూడా తీసుకోవాలని పదేపదే ఒకవైపు పోలీస్, మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా గణేష్ మండపాలకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను ముందుగా పరిశీలిస్తారు. దరఖాస్తులు చేసుకునేటప్పుడు ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాల ఎత్తు, ఏర్పాటు చేసే ప్రదేశము, నిమజ్జనం చేసే రోజు, నిమజ్జన ప్రదేశము తదితర వివరాలను దరఖాస్తులో సూచించాలి. దరఖాస్తుల అనంతరం పరిశీలించి పూర్తిస్థాయి సమాచారము సక్రమంగా ఉంది అనుకుంటే అధికారులు వెంటనే అనుమతిస్తూ క్యూఆర్ కోడ్ జారీ చేస్తారు. ప్రతి గ్రామంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. దాదాపు విగ్రహాలను ఏర్పాటు చేయని గ్రామము ఉండదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో గ్రామాలలో ఉత్సవ కమిటీల ఏర్పాటు చేసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు, నల్గొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అంతేకాకుండా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు, నల్లగొండ జిల్లాలో 8, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీల పరిధిలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహించేందుకు సమాయత్త మవుతున్నారు. మండపాల ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకునేందుకు వెబ్సైట్ లో వివరాలను నమోదు చేసుకోవాలి. చేసుకున్న దరఖాస్తులు ఆధారంగానే అనుమతులు జారీ చేస్తారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలలో పోలీసుల అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, పోలీసులు చేసిన సూచనలు తప్పనిసరిగా ప్రదర్శించాలి. ఈ మేరకు గ్రామాల్లో పోలీసులు సూచనలు చేస్తున్నారు. అన్ని మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద పూర్తి బాధ్యత నిర్వాహకులదే. ఎక్కడ వినాయక మండపాన్ని ఏర్పాటు చేస్తారో సంబంధిత శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రతిరోజు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. నిర్ణయించిన సమయం ప్రకారం నిమజ్జనం చేయాలి. గణేష్ మండపాలను ఏర్పాటు చేసేటప్పుడు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. మండపాల వద్ద డిజెలు ఏర్పాటు చేయవద్దు. అంతేకాకుండా మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు చేయడం తదితర కార్యక్రమాలను నిషేధిస్తూ పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. సందేహాలు ఉంటే పోలీసు అధికారులకు లేదా 100 కు సమాచారం ఇవ్వాలని పోలీస్ శాఖ సూచిస్తుంది. విద్యుత్ శాఖ అధికారులు కూడా గణేష్ మండపాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణకు పలు సూచనలు చేశారు. నియమ, నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలు జరుపుకోవాలని అంటున్నారు. ఈ క్రమంలోనే విద్యుత్ కనెక్షన్ నిమిత్తం 500 రూపాయలు డిడి చెల్లించాలని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉత్సవ కమిటీ సభ్యులే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. వర్షాకాలం కావడంతో మండపాలను ఇనుప పైపులతో నిర్మించి ఇబ్బందులకు గురికా వద్దని విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. గ్రామాలకు ఎత్తైన వినాయక విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడు విద్యుత్ లైన్లు అడ్డుగా వస్తే అధికారులకు తెలియజేసి ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ సౌకర్యం నిమిత్తం ఏర్పాటు చేసే వైర్లు పటిష్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అతుకుల వైర్లను వాడవద్దని అధికారులు పేర్కొన్నారు. మండపాలకు, విగ్రహాలకు చిన్న చిన్న లైట్లు వాడవద్దని అన్నారు. మైక్ సెట్ లు సౌండ్ బాక్సులు పెట్టే దగ్గర అనుభవజ్ఞులైన మెకానికులతో ఫిట్టింగ్ చేయించుకోవాలని విద్యుత్ ప్రమాదాలు జరిగితే విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫోన్ చేయాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. ఘర్షణలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా పోలీస్ శాఖ ఉన్నత అధికారులు కోరారు. నియమ నిబంధనలు ఉల్లంఘించి ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన తర్వాత ప్రతిరోజు పూజా కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతారు. పెద్ద ఎత్తున భక్తులు ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అవుతారు. ఈ క్రమంలోనే ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉత్సవాలు జరిగేలా ఒకవైపు పోలీస్ శాఖ, మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు ఫోకస్ పెట్టారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటు గాను ఉత్సవ కమిటీల సభ్యులు ప్రజల నుండి విరాళాలను సేకరిస్తున్నారు. ముఖ్యంగా వివిధ పార్టీల నాయకుల వద్దకు వెళ్లి ఉత్సవాల నిర్వహణకు చందాలు ఇవ్వాలని కోరుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎవరిని కాదనలేక నాయకులు తోచిన విధంగా చందాలు ఇవ్వక తప్పడం లేదు. ఎవరిని కాదన్నా ఎన్నికల సమయంలో కొంతమేరకు నాయకులకు ఇబ్బంది కలిగే పరిస్థితి నెలకొంటుంది. దీంతో ఆయా పార్టీల నాయకులు విగ్రహాల ఏర్పాటుకు ఉత్సవాల నిర్వహణకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు.

## ట్యాంపరింగ్‌కు పాల్పడిన అదృశ్య వ్యక్తి ఎవరు?

**(మొదటి పేజీ తరువాయి..)**

జరుగుతుంది.... ట్యాంపరింగ్ చేయించుకున్న సదరు వ్యక్తి ఒక ప్రభుత్వ ఉద్యోగి అని తెలియడంతో ఈ వ్యవహారం రెవెన్యూ కార్యాలయం చుట్టూ ఉచ్చు బిగుసుకుంటుంది.... గత ఏడాది ఆగస్టు నెలలో 2007 2008 సంవత్సరానికి చెందిన పహానిని బాధితురాలు నాగమణి రెవిన్యూ కార్యాలయం నుంచి ఆ టెస్టడ్ సంతకంతో తీసుకున్నారు. ఆ పహానిలో ఎలాంటి మార్పులు జరగలేదు. అదే సంవత్సరానికి సంబంధించిన పహానిని గత నెల మరోసారి అటిస్టెడ్ సంతకంతో తీసుకుంది. ఆ పహానిలో పేరు మార్పు జరిగి ఉంది. దీనిని బట్టి చూస్తే గత ఏడాది ఆగస్టు నుంచి ప్రస్తుత ఏడాది జూలై నెల లోపు ఈ రికార్డు లో ట్యాంపరింగ్ జరిగినట్లుగా ప్రచారం జరుగుతుంది. ఈ విషయంపై అధికారులు పూర్తి విచారణ చేస్తే ట్యాంపరింగ్ చేసిన వ్యక్తి ఎవరనేది తెలిసే అవకాశం ఉన్నట్లు సమాచారం. రెవిన్యూ కార్యాలయంలో ట్యాంపరింగ్ సంఘటనతో మిగిలిన అవినీతి అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.... మండల వ్యాప్తంగా ఏ నలుగురు కలిసిన రెవిన్యూ కార్యాలయం లో జరుగుతున్న అవినీతి తంతుపై చర్చించుకుంటున్నారు.... ఇక గ్రామాల్లో రచ్చబండల వద్ద రేషన్ కార్డుల కోసం నువ్వు ఎంత ఇచ్చావు.... నేను ఇంత ఇచ్చాను.... నా దగ్గర ఎక్కువ తీసుకున్నారేంటి అనే చర్చ జరుగుతున్న తీరును రికార్డు చేసి వైరల్ చేస్తుండటం విశేషం... మండలంలో నూతనంగా సుమారు మూడు వేలకు పైగా రేషన్ కార్డులు మంజూరయ్యాయి.... వీటిలో సగానికి పైగా రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారుల నుంచి వెయ్యి రూపాయల నుంచి 15 వేల వరకు ఫీల్డ్ విభాగానికి చెందిన ఒక ఉద్యోగి వసూలు చేసినట్లు విపరీతంగా ప్రచారం జరుగుతుంది. సదరు ఉద్యోగి కింది స్థాయి సిబ్బందిని ఒకరిని వెంటపెట్టుకుని వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏదైనా సమస్యను రెవెన్యూ కార్యాలయానికి బాధితులు తీసుకొచ్చిన సమయంలో దానిని విచారించాల్సిన బాధ్యత ఉన్న ఉద్యోగి కార్యాలయంలోనే ఉండి తన పక్కన ఉన్న కిందిస్థాయి సిబ్బంది ఒకరిని విచారణకు పంపించడమే కాకుండా అతనితోనే పంచనామా చేయించి కార్యాలయానికి వచ్చిన అనంతరం కేవలం సంతకాలు పెట్టి పూర్తి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ తతంగం అంతా కార్యాలయంలోని ప్రతి ఉద్యోగికి తెలిసినప్పటికీ అధికారుల సహకారం ఉండటంతో ఎవరికి వారే సైలెంట్ గా ఉంటున్నట్లు సమాచారం. మండలంలోని గానుగుబండ, రాయినిగూడెం తదితర గ్రామాలలో కొంతమంది సమస్యల పరిష్కారం కోసం సదరు కిందిస్థాయి ఉద్యోగి వెళ్లి పంచనామా చేసి తీసుకొచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇవేకాక కార్యాలయంలో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్ లు కూడా కాసులు ఇస్తేనే పని జరుగుతుందని కొంతమంది బాధితులు తెలిపారు. కార్యాలయంలోకి వెళ్లి దరఖాస్తు పెట్టుకుంటే జరగని పని ఎమ్మార్వో కార్యాలయానికి ఆనుకుని ఉన్న జిరాక్స్ కేంద్రాల నిర్వహకులతో వెంటనే పనులు అవుతున్నాయని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి వ్యవహారంపై ఉన్నత అధికారులు ప్రత్యేక విచారణ చేపడితే వాస్తవాలు బయల్పడతాయని మండల ప్రజలు కోరుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్నతాధికారులు రహస్య విచారణ చేపడితే జరుగుతున్న అవినీతి అక్రమాలు వెలుగు చూస్తాయనీ మండల ప్రజలు చెప్పటం గమనార్హం.

## పీఎం శ్రీ నిధులను సమర్ధవంతంగా వినియోగించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

**ఖమ్మం, విద్యా విభాగం ఆగస్టు 22, ప్రభాతవార్త**

జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధులు సమర్థవంతంగా వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పీఎం శ్రీ పాఠశాలలపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. జిల్లాలోనీ పీఎం శ్రీ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, పాఠశాల నిర్వహణ గ్రాంట్ క్రింద మంజూరు చేసిన నిధులను వినియోగించిన తీరు వివరాలను అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దేశంలో ఇతర ప్రాంతాల కళలు, సంస్కృతి పట్ల అవగాహన ఉండేలా కార్యక్రమాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన నిధుల వినియోగానికి సంబంధించి పిపిఏ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. యూత్, ఎకో క్లబ్ నిధుల వినియోగం జాగ్రత్తగా వాడాలని అన్నారు. న్యూస్ పేపర్, మ్యాగజైన్ పిల్లలకు అవసరమైనవి పాఠశాలలకు వేయించాలని అన్నారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్ నుంచి చిన్న, చిన్న మరమ్మత్తు పనులు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగ పద్మజ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎల్.డి.ఎం., పీఎం శ్రీ పాఠశాల హెడ్ మాస్టర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ, అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణ పనులకు భూమి పూజ

ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి



*నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 22*

మండలంలోని బికెపాడు గ్రామంలో నూతనగ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ 20 లక్షలతో గ్రామపంచాయతీ బిల్డింగ్, 12 లక్షలతో అంగన్వాడి భవన నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేస్తామని అన్నారు. ప్రజా పాలన ఏర్పడిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు రానివారు రెండవ దశలో పూర్తి చేస్తామని ఎవరు నిరుత్సాహ పడవద్దని ఆయన అన్నారు. రాబోయే ఎలక్షన్లలో పూర్తిస్థాయి మద్దతు ఇవ్వాలని అన్నారు గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాలని అన్నారు.. ఈ కార్య క్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, హాలియా మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, లింగారెడ్డి,ఎడవల్లి వల్లబ్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి, ఎంపీడీవో గుర్రం వెంకటేశం, తాసిల్దార్ కృష్ణయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, మట్టా రెడ్డి, విజయ్ కుమార్ గౌడ్ సంకూరి రాంబాబు నాయుడు మంజుల శ్రీనివాస్, ముంగి శివ మారయ్య మొలక శ్రీనివాస్ రెడ్డి, చరక శ్రీను, మెరుగు శ్రీనివాస్ కొండారు చంద్రశేఖర్, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

*పెద్దవూర ఆగస్టు 22 ప్రభాతవార్త*



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు తరి రాము అన్నారు. శుక్రవారం నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్ సెలెక్షన్స్ లో విద్యార్థులు వివిధ రంగాలలో బహుమతులు సాధించి స్టేట్ లెవెల్ కు సెలెక్ట్ అయ్యారని తెలిపారు. అండర్ 14 అండర్ 16 విభాగాలలో జావలిన్, హైజంప్, లాంగ్ జంప్ పోటీల్లో 13 మంది సెలెక్ట్ అయ్యారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోని తమ భవిష్యత్తు ప్రణాళికలు వేసుకోవాలన్నారు. పాఠశాల తరఫున పిడి శివరాంను శాలువాతో అభినంది విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు తగు సూచనలు సలహాలు



**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 22** వినాయక చవితి పండగ సందర్భంగా కేతేపల్లి మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, కానీ ప్రమాదాలు గానీ జరగకుండా ఈరోజు శాలిగౌరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండల్ రెడ్డి సమక్షంలో, కేతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ వారి ఆధ్వర్యంలో కేతేపల్లి పోలీస్ స్టేషన్ నందు పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు,పీస్ కమిటీ సభ్యులకు తగు సూచనలు ఇచ్చి వినాయక చవితి పండుగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచనలు సలహాలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు, కమిటీ సభ్యులు, పీస్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంగన్ వాడి కేంద్ర భవన నిర్మాణ భూమి పూజ

శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి



**ప్రభాతవార్త,తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 23:** మండలంలోని నెల్లికల్ లో నూతన అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ఏర్పాడి 2సం "కాలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామనిన్నారు 12 లక్షల ఎన్నార్జిఇజిఎస్ నిధులతో అంగన్వాడీ భవన నిర్మాణం .నెల్లికల్ లిఫ్ట్ పనులు, నెల్లికల్ లిఫ్ట్ క్రింద రైతులకు భూమి కోల్పోయిన వారికి 1ఎకరానికి సుమారు 24లక్షల రూపాయలు ఇచ్చామన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, భూసమస్యల పైన పైలేట్ ప్రాజెక్ట్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామనిన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారి, ఏ సి డి పి ఓ సువర్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్ర శేఖర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సాగర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, అంగన్వాడి టీచర్ శ్రీదేవి, మండల నాయకులు మేరావత్ మునినాయక్, శ్రీనివాస్ గౌడ్, భీలు నాయక్, జబ్బార్, బాలు నాయక్, శర్మన్, కొండల్, బిక్కు నాయక్, శౌరి నాయక్, పాండు రంగా, తారాసింగ్,పాండు నాయక్, సక్రు, రమేష్, రాజు సూరి, సక్కా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి!!

పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ్మా



**చిట్యాల రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వెలిమినేడు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ్మా అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి బీసీ బాలుర హాస్టల్లో శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ లోని విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. అనంతరం హాస్టల్ పరిసరాలు, తరగతి గదులు, వంటగది, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. దోమల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఎ. నర్సింగరాజు, సీహెచ్ఓ శ్రీనివాసచక్రవర్తి, హెల్త్ సూపర్వైజర్ పి. లక్ష్మి, ఏఎన్ఎంలు పార్వతి, అండాలు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు మమత, అండాలు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షునికి అభినందనలు తెలిపిన నాయకులు



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 22** భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన మైల నర్సింహాను నార్కట్పల్లి బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో నార్కట్పల్లి మండల మాజీ అధ్యక్షులు కొరివి శంకర్,బిజెపి ఇంచార్జీ నకిరేకంటి మొగులయ్య,బిళ్ళకంటి శ్రీకాంత్ ,బెక్కంటి గణేష్, కారంపూడి సాయికుమార్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## క్యాష్ రివార్డ్ అందుకున్న సిఐ చరమంద రాజు



**హుజూర్ నగర్ క్రైమ్, ఆగస్టు 22 ప్రభాతవార్త** సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ఎస్పీ కార్యాలయంలో హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు క్యాష్ రివార్డ్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ. నరసింహ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ మర్డర్ కేసులో ఉన్న హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలానికి చెందిన వ్యక్తి పెరల్ పై బయటికి వచ్చి, గత ఆరు సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతుండగా, ఆ వ్యక్తిని సిఐ చరమంద రాజు చాకచక్యంగా పట్టుకొని కోర్టు ముందు ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించాలని ఎస్పీ తెలిపారు. నిందితున్ని పట్టుకున్న సిఐ చరమందరాజుకి ఎస్పీ అభినందనలు తెలుపుతూ, క్యాష్ రివార్డును అందజేశారు.

## భాజపా నాయకుల అక్రమ అరెస్ట్ ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**హుజూర్ నగర్ క్రైమ్, ఆగస్టు 22 , ప్రభాతవార్త**

హుజూర్ నగర్ పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు శుక్రవారం అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడాన్ని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొండ హరీష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖిగో బ్యాక్ మార్వాడిఖి అనే నకిలీ ఉద్యమం నడుస్తుందని ,ఇది ఒక వర్గం వారిని ప్రోత్సహించి వారి ఓటు బ్యాంకు కొరకు వాడుతున్నారన్నారు. ప్రత్యేకించి హిందువులను విడదీయాలనే కుట్రలో భాగంగా చేస్తున్నారని, ఇందులో హిందువులెవరు బాధితులు కావద్దని తెలిపారు. అదేవిధంగా భారతదేశంలో ఎవరైనా ,ఎక్కడైనా కుల, మతాలకతీతంగా ఉద్యోగాలు , వ్యాపారాలు చేసుకోవచ్చని ,ఇది రాజ్యాంగం మనందరికీ కల్పించిన హక్కు అని చెప్పారు. దీనిని ప్రశ్నించినందుకు బిజెపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని బిజెపి కార్యకర్తలను భయపెట్టాలని చూస్తుందని, ఇది ఎన్నాళ్లో కొనసాగదని ,ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యంలో ఏదో ఒక రోజు ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. అరెస్టు చేసిన వారిలో జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు, ఇంటి రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పట్టణ నాయకులు కంటు నాగరాజు, పులి నరసింహారావు, రంగనాథ్, రామారావు, కొప్పెర సాయి ఉన్నారు.

## ప్రకృతి పచ్చదనాల ఆరాధన తీజ్

*నార్కట్పల్లి ప్రభాతవార్త ఆగస్టు 22*



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బంజారాల సాంప్రదాయ పండుగ తీజ్ను శుక్రవారం ఘనంగా జరిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు సెషన్స్ న్యాయమూర్తి డా॥డి.దుర్గాప్రసాద్, ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రకృతి పచ్చదనాల ఆరాధన తీజ్ అని కొనియాడారు.మానవాళి ప్రకృతితో మమేకమై జీవించడం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ శ్రావణమాసంలో మొలకలు వృద్ధికి సూచిగా జరుపుతారన్నారు.తొమ్మిది రోజులపాటు సాగే ఉత్సవాల్లో బాలికలు గోధుమ నారు తొమ్మిది రోజులపాటు పెంచి పూజలు చేయడం సాంప్రదాయం.తీజ్ ప్రధానంగా శ్రావణ మాసంలో పెళ్లికాని ఆడపిల్లలు మరియు వివాహిత మహిళలు జరుపుకునే పండుగ. సాంప్రదాయ పూజ కార్యక్రమాల అనంతరం అతిథులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డా మద్దిలేటి, ఐక్యూఎస్ డైరెక్టర్ డా రమేష్, డా కె ప్రేమ్సాగర్, డా రమేష్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత

**నడిగూడెం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మండలంలో పనుల జాతరలో భాగంగా రహదారుల నిర్మాణ పనులకు శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేశారు. నారాయణపురం గ్రామంలో సిఆర్ఆర్ నిధులు రూ. 3.20 కోట్లతో నిర్మిస్తున్న రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రెండు కోట్ల రూపాయలతో కేశవాపురం నుండి వల్లపురం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. పనుల జాతరలో భాగంగా అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేస్తున్నట్లు తెలిపారు. రహదారుల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తూ ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. మండలంలో శాంతినగర్ నుంచి నడిగూడెం వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, రామచంద్రపురం నుండి బరాకత్ గూడెం వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా నడిగూడెం నుండి రత్నవరం గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో నడిగూడెం ఎస్సీ కాలనీ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి



సమస్య లేకుండా పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. కోదాడ నియోజక వర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరి స్తానన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో మల్సూర్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కు దీటుగాప్రభుత్వ వైద్య సేవలు

**కోదాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో 3 కోట్ల 14 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కోట్ల రూపాయలతో వంద పడకల దవఖానను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వైద్యశాల విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లాగ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ,



డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ దశరథ, కమిషనర్ రమాదేవి, వైద్యులు అభిరామ్, వైష్ణవి, నరసింహా, నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కందుల కోటేశ్వరరావు, కమదన చందర్ రావు, మధు, ఈదుల కృష్ణయ్య, బాగ్దాద్, భాజాన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.




## కోదాడకు రీజినల్ సెంటర్ మంజూరుకు కృషి

**కోదాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



స్థానిక కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనుబంధంగా ఉన్న బిఆర్ అంబేద్కర్ దూరవిద్యా కేంద్రానికి రీజినల్ స్టడీ సెంటర్ ను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బానోతు ధర్మానాయక్ అన్నారు. శుక్రవారం కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలకు అనుబంధంగా ఉన్న బిఆర్ అంబేద్కర్ ఓపెన్ ఎస్టీ స్టడీ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజినల్ సెంటర్ ఏర్పాటు వల్ల దూర విద్యలో చదివే సైన్స్ విద్యార్థు లకు ప్రాక్టికల్ తరగతుల కోసం నల్లగొండకు రాకుండా ఇక్కడే ప్రాక్టికల్ నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య ద్వారా చదువు మధ్య లో మానేసిన వారు తిరిగి చదువులు కొనసాగించి ఉన్నత విద్య పూర్తిచేసే అవకాశం ఉందన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో కోయ, చెంచు వికలాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఎలాంటి కోర్సు ఫీజు చెల్లించ కుండా ఉన్నత విద్య చదువు కునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కమిషనర్ దేవసేన, యూనివర్సిటీ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఆదేశాల మేరకు ప్రతి స్టడీ సెంటర్లో 500 మంది విద్యార్థులు చేరేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు న్నామన్నారు. రెగ్యులర్ విద్యా ర్థుల మాదిరిగా దూరవిద్య విద్యార్థులకు కూడా త్వరలో స్కాలర్షిప్ లు మంజూరు చేసేం దుకు ప్రభుత్వం అనుకూలంగా ఉందని, త్వరలోనే విద్యార్థులకు ఆ సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్, స్టడీ సెంటర్ కౌన్సిలర్లు అడ్మిషన్లు పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం అడ్మి షన్లకు ఈనెల 30 చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హదసరాణి, జర్నలిజం ప్రొఫెసర్ యాదగిరి గౌడ్, వైస్ ప్రిన్సిపల్ చందా అప్పారావు, కోఆర్డినేటర్ జి సైదులు, బి సైదిరెడ్డి, అధ్యాపకులు శ్రీలత, ఫ్రాన్సిస్, ఎస్ఎం రఫీ, కే సైదులు, టి రాజు, సైదమ్మ, ఆకుల రాజు, జాక్టో సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ప్రమాద భీమా చెక్కులు అందజేత

**అనంతగిరి ఆగస్టు 22 ప్రభాతవార్త:**




అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బ్యాంకులు కల్పిస్తున్న ఇన్సూరెన్స్ లను సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ ఆర్ఎం అనిల్ కుమార్, సూర్యాపేట జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకట నాగ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన బండి వెంకట రామయ్య(38) ఎస్బిఐ తీసుకొచ్చినటు వంటి వ్యక్తిగత ప్రమాద బీమా ద్వారా రూ.1000 ప్రీమియం కట్టుకోవడం జరుగుతుందని అన్నారు. మూడు నెలల క్రితం వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్ నడుపుతూ ప్రమాదవశాత్తు మరణించడంతో వారి కుటుంబానికి రూ. 2లక్షల విలువైన చెక్కును ఎస్బిఐ ఆర్ఎం అనిల్ కుమార్, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్, కోదాడ జిపి కాంప్లెక్స్ మేనేజర్ సందీప్, సిఎఫ్ ఎల్ కస్టమర్ కోఆర్డినేటర్ కర్రి నాగరాజు, కోదాడ సిఎఫ్ఎల్ కౌన్సిలర్ సిహెచ్. సతీష్, సిహెచ్. అశోక్, సత్యనారాయణ, హుజూర్ నగర్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్ ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

**నడిగూడెం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెం కు చెందిన వందనపు పద్మ జ్ఞాపకార్థం భర్త వందనపు వెంకటేశ్వర్లు రూ. 25,326 శుక్రవారం విరాళంగా అందజేశారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణ మండప నిర్మాణానికి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం, సూర్య ప్రకాశరావు, చెన్నూరి వెంకటేశ్వర్లు, మహేష్, వందనపు మోహన్ రావు, గజ్జి అప్పారావు, వందనపు దయాకర్, బోనగిరి ఉపేందర్, వందనపు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

**నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవంలోఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**అనంతగిరి ఆగస్టు 22 ప్రభాతవార్త:**



ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తు న్నామని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు గొట్టే ముక్కల బాబురావు, శేషయ్య ఎమ్మెల్యే కు పూల బొకేను అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆర్డీవో సూర్యనారాయణతో కలిసి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి, భవనంలోని గదులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికి చేరే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికి చేరే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హిమబిందు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వ రరావు, మాజీ జెడ్పిటిసి కొనటం ఉమా శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కొండపల్లి వాసు, బాబు నాయక్, ముత్తినేని కోటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, వెంకట్ రెడ్డి, బుర్ర నర్సి రెడ్డి, నెల్లూరి వినయ్ కుమార్, ఏటుకూరి రమేష్, హనుమంతుల వెంకటయ్య, వెంకటప్పయ్య, కిరణ్ రెడ్డి, నాగుల్ మీరా, రాఘవరెడ్డి, దారెల్లి వేణు, మాగి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నడిగూడెం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో అత్యవసర మరమ్మతుల కారణంగా ఈనెల 24న విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని నడిగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె. సైదయ్య తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నడిగూడెం మండల కేంద్రం, రామాపురం, రత్నవరం, నడిగూడెం వ్యవసాయ, కరివిరాల ఎత్తిపోతల పథకాలు, బృందావనపురం, కృష్ణానగర్ ఫీడర్స్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయము కలగనున్నందున వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

## మునగాల ఇంచార్జ్ తాసిల్దారుగా సరిత

**మునగాల ఆగస్టు 22 ప్రభాతవార్త:**



మునగాల ఇంచార్జ్ తాసిల్దారుగా సరిత బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పనిచేసిన ఇంచార్జ్ తహసిల్దార్ చంద్రశేఖర్ కోదాడ ఆర్డిఓ కార్యా లయానికి బదిలీ కావడంతో తాను నడిగూడెం నుంచి మునగాల ఇంచార్జ్ తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరిం చినట్లు తెలిపారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు.

## సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**నడిగూడెం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా సిరిపురం శ్రీ కోదండరామ స్వామి వారి దేవాలయం లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం చక్రధరా చార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. వరలక్ష్మీ వ్రతం ప్రాధాన్యతను తెలియజేశారు. కుటుంబ సభ్యులంతా సుఖ సంతోషాలతో ఉండాలని, శుభాలు కలగాలని మహిళలు అమ్మవారిని వేడుకున్నారు. గ్రామం లోని మహిళలు ఈ వ్రతాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లూరి రమేష్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ,భక్తులు పాల్గొన్నారు.

# మార్వాడి వ్యాపారులకు వ్యతిరేకంగా దుకాణములు బంద్



*మేళ్ళచెరువు ఆగష్ట్ 22 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శుక్రవారం మార్వాడి వ్యాపారస్తుల అరాచకములకు వ్యతిరేకంగా కిరాణ, వర్తక సంఘం ఆధ్వర్యంలో నిరసనలు, ర్యాలీ లు నిర్వహించారు. దుకాణములన్నీ బంద్ చేశారు. మార్వాడి వ్యాపారులు ఇక్కడనుంచి వెళ్లిపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో గోళ్ల సంగ య్య, సతీష్, నాళ్ల కృష్ణ, నకిరెకంటి శ్రీనివాసరావు, కలవల వెంకటేశ్వర్లు, నరేష్, సీతారామయ్య, రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, రాచమడుగు సుధాకర్‌తోపాటు అధిక సంఖ్యలో కిరాణ, వర్తక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక 29వ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ



*గట్టుప్పల్,22ఆగష్టు,ప్రభాతవార్త:*

వార్త దినపత్రిక 29వ ప్రత్యేక సంచికను చండూరు సిఐ ఆదిరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణస్థాయి సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రజల స్వరాన్ని అధికారులకు చేరవేయడంలో పత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో చండూరు వార్త టౌన్ రిపోర్టర్ గంట శ్రీనివాసులు, రూరల్ రిపోర్టర్ ఆంజనేయులు, గట్టుప్పల్ రిపోర్టర్ సిద్దగోని మహేష్, సల్వోజు రామలింగాచారి, కాటేపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లిలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

*మఠంపల్లి. ఆగష్టు22 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతాలను దేవస్థానం వారిచే అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వ్రతాలకు విచ్చేసిన మహిళలకు దేవస్థానం వారు మరియు పలువురి దాతల సహకారంతో ఉచితంగా పూజా సామాగ్రిని అందజేశారు అర్చకులు శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయ్ కుమార్ ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ బూర్లే ప్రతాప్ దంపతులు సిహెచ్ ఆనంద్ దంపతులు వంగవీటి సాయిబాబా దంపతులు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

## వార్త జాతీయ దినపత్రిక 29 వార్షికోత్స సంచిక ఆవిష్కరణ

*చండూరు,22ఆగష్టు,ప్రభాతవార్త:*



వార్త తెలుగు జాతీయ దినపత్రిక 29వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను చండూరు సిఐ ఆదిరెడ్డి శుక్ర వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పని చూస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గంట శ్రీనివాసులు, మాధగోని ఆంజనేయులు, సిద్దగోని మహేష్, సల్వోజు రామలింగాచారి, కాటేపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వరలక్ష్మి వ్రతములు



*మేళ్లచెరువు ఆగష్ట్ 22 ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాలలో, అన్ని దేవాలయాలలో, భక్తుల గృహాలలో శుక్రవారం శ్రావణ చివరి శుక్రవారం సందర్భంగా శ్రీవరలక్ష్మి వ్రతములు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. దేవాలయాలలో వ్రతములతో పాటు శ్రావణ శుక్ర అభిషేకములు, సామూహిక కుంకుమార్చనలు, మంగళ హారతు లు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, ప్రత్యేక శ్రావణ పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మండలంలోని 16 పల్లెలలో పల్లె పండుగ, పల్లె జాతర



*మేళ్లచెరువు ఆగష్ట్ 22 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, వేపలమాదారం, వెల్లటూరు, హేమ్లతండా, జగ్గుతండా, కప్పలకుంటతండా, దుబ్బతండా, కందిబండ, నల్లబండగూడెం, మంగలికుంటతండా, రేవూరు, రామాపురం, యతిరాజపురంతండ, రామాంజనేయతండా గ్రామాలలో శుక్రవా రం పల్లె పండుగ, పల్లెల జాతర కార్యక్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి. పశువుల కొష్టాలు ప్రారంభములు, ఇంకుడు గుంతలకు, వ్యవసాయ భూ ముల రహదారులకు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు, ప్రతి గ్రామంలో ప్రారంభములు, భూమి పూజలు అనేక అభివృద్ధి కార్యక్రమాల ను ముమ్మరంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజ అజ్గర్ అలీ, ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్, ఏపివో కన్నెకంటి శైలజ, గ్రామాల కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, గురవారెడ్డి , ఉపేందర్, నాగేంద్ర బాబు, రషీద్, రామకృష్ణ, నునిత, వెంకటేశ్వర్లు, శ్యాం కుమార్, దీప్తి, రాజశేఖరరెడ్డితోపాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రైతులంతా నానో యూరియాను వాడాలి



*మేళ్లచెరువు ఆగష్ట్ 22 ప్రభాతవార్త*

స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులంతా నానో యూరియాను వాడాలని కోరారు. నానో యూరియా వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను పొంద వచ్చని అన్నారు. అన్ని గ్రామాలలో గల ఎరువుల దుకాణములలో, సహకార సంఘాలలో నానో యూరియా, నానో డిఏపి నిల్వలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సహకార సంఘాల అధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో రైతు లు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోమాత



*హుహుజూర్ నగర్ రూరల్ ,జూలై 22, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో శుక్రవారం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మూల విరాట్టులకు ప్రాతఃకాల పూజ, అర్చనలు, అభిషేకాల అనంతరం గోపూజ ను శాస్త్రోక్తంగా అర్చకులు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగా కవిత, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, యరగాని గోపాలం, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ములుగు భాస్కర్, వీణ , జూలకంటి ఉపేందర్ మమతా , కీసర దేవేంద్ర చారి కరుణ , కొత్త గుండ్ల సాయికిరణ్, యరగాని నాగరాజు, ఎలమంచమ్మ, అనిత, శ్రావ్య, రాధిక, యమునా, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు



*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 22 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని 8, 9 వార్డులలో శుక్రవారం మున్సిపల్ అధికారులు, హెల్త్ సిబ్బంది సంయుక్తంగా పర్యటించి వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ మెరిగ అశోక్ మాట్లాడుతూ గత 15 రోజులుగా హుజూర్ నగర్ పట్టణంలో భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలలో మురుగునీరు నిలిచి అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్యం మెరుగుపరిచే కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వార్డులలో నిలిచి ఉన్న నీటిని కాలువలకు మళ్లించి తొలగించడంతోపాటు నీరు తొలగించలేని ప్రాంతాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయడంతోపాటు దోమల నివారణ కోసం బ్లీచింగ్ పౌడర్ చల్లడంతోపాటు టెమోపాస్ ద్రావకం పిచికారీ చేయించడం జరిగిందని అలాగే ఆయా ప్రాంతాలలో ఉన్న ముళ్ల కంపచెట్లు, పిచ్చి మొక్కలు తొలగిం చామని తెలిపారు. ఆవాస ప్రాంతాలన్నీ నీరు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడి అంటువ్యాధులను దరి చేరకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, సావిత్రి, పబ్లిక్ హెల్త్ నర్సు నూర్జహాన్ బేగం, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ లక్ష్మి, ఆశ కార్యకర్తలు జ్యోతి, సావిత్రి, సీత, మున్సిపల్ సిబ్బంది, సీతారాములు, జవాన్లు, స్థానికులు పాల్గొన్నారు.

## 25, 26న పాఠశాలల క్రీడల నిర్వహణ

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 22 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈనెల 25, 26 తేదీలలో మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్‌జిఎఫ్ క్రీడ లు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో భూక్య సైదానాయక్ శుక్రవారం తెలిపారు. అండర్ 14, 17 బాలురకు 25న, అండర్ 14, 17 బాలికలకు 26న పట్టణ ంలోని ఎన్‌ఎస్‌పి క్యాంప్ మైదానంలో గేమ్స్ నిర్వహించడం జరుగుతుందని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల సంబంధిత విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

# మండలస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడల సన్నాహక సమావేశం



**చింతపల్లి,22ఆగష్టు,ప్రభాతవార్త:** ఎస్‌జిఎఫ్ చింతపల్లి మండలస్థాయి టోర్నమెంట్,సెలక్షన్,క్రీడలు ఈ నెల 29,30 తేదీలలో జెడ్పీహెచ్ చింతపల్లి పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఎంఈవో నీరుడు అంజయ్య తెలిపారు.శుక్రవారం మండల వనరుల కార్యాలయంలో ఎంఈవో అధ్యక్షతన ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడల వేదికలపై చర్చించి,అభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు.ఇందులోభాగంగా మండలస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలను చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 29,30 తేదీలలో నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఎస్‌జిఎఫ్ నియమ నిబంధనల ప్రకారం అండర్ 14,17 విభాగాలలో క్రీడలు నిర్వహించనున్నట్లు,కబడ్డీ విభాగంలో బరువు అండర్ 14 బాలికలు 48కెజిలు,బాలురు 51కెజిలు,అండర్ 17విభాగంలో బాలబాలికలకు 55కెజిల బరువుఉన్నవారు అర్హులని తెలిపారు.క్రీడల్లో పాల్గొనే విద్యార్థులను మండలంలోని ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఆయా పాఠశాలల అర్హతగల విద్యార్థులను క్రీడలకు తీసకెళ్లే ఉపాధ్యాయులు ఒకరోజుముందే విద్యార్థులసంఖ్య,డివిజన్ ఎస్‌జిఎఫ్ సెక్రటరీ,మండల ఇన్చార్జ్ సౌజన్య వాట్సప్ నెంబర్ 9948118825కి సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమావత్ లక్ష్మి,విటినగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మునిని కృష్ణవమ్మ, జిహెచ్ఎంలు నాగేశ్వర్‌రావు,పద్మాచారి,మోడల్ ప్రిన్సిపల్ అస్మా,కెజిబివీ ఎస్ఓ వాసవి,ప్రైవేట్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ అంజన్‌గౌడ్,శ్రీనివాస్,ఎస్ఎఫ్ గేమ్స్ ఇన్చార్జ్ సౌజన్య,వివిధ పాఠశాలల పిఈటిలు,పిడిలు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు...



**గట్టుప్పల్,22ఆగష్టు,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలను పోలీసులు ముందుస్తు అక్రమ అరెస్టులు చేయడాన్ని పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి అరెస్టులు,నిర్బంధాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని,అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ఈ ప్రభుత్వం అవినీతికి అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతుందని బిజెపి నాయకులు విరుచుకుపడ్డారు.దీనిపై ప్రజాపోరాటం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు.కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య,మండల ప్రధాన కార్యదర్శులు నాగులగాని శ్రీనివాసులు,ఇడం రాజు,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వీరమల్ల రాజు,మండల కార్యదర్శులు మొద్దు రమేష్,మాదగాని భిక్షం,బూతు అధ్యక్షుడు పగిళ్ల శంకర్,కట్ట యాదగిరి,మండల నాయకులు కుండె శ్రీశైలం,కుండె రాజు,తదితరులు పాల్గొన్నారు.

# అంతంపేటలో గ్రామపంచాయతీ నిర్మాణంపై వివాదం



**గట్టుప్పల్,22ఆగష్టు,ప్రభాతవార్త:** గట్టుప్పల్ మండలంలోని అంతంపేట గ్రామంవలో గ్రామసభ ఆగష్టు 22న గ్రామపంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో జరిగింది.సమావేశంలో 2025 పనుల జాతర ప్రారంభోత్సవం,అలాగే కొత్తగా చేపట్టే భూమిపూజకార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ భవనం ప్రస్తుతం శిథిలావస్థలో ఉండటంతో రూ.20లక్షల నిధులు ఈజిఎస్ నుండి మంజూరుకాగా,ఈ నిర్మాణం ఎక్కడ జరగాలన్నదానిపై గ్రామంలో విభేదాలు మొదలయ్యాయి.గ్రామంలో కొంతమంది రాజకీయ నాయకులు తమ స్వలాభంకోసం పాత భవనాన్ని వదిలేసి కొత్తచోట నిర్మించాలని ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు.ఎనభైశాతం మంది గ్రామప్రజలు గ్రామపంచాయతీ పాత భవనం ఉన్న ప్రదేశంలోనే నిర్మాణం జరగాలని స్పష్టమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ నేపధ్యంలో గ్రామప్రజలు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ త్రిపాఠి,ఆర్డీవో,ఎంపిడివోతోపాటు సంబంధిత అధికారులను విచారణ జరిపి ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి,పాత భవనం ఉన్న ప్రదేశంలోనే కొత్త గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకల ముగింపు



**కొండమల్లేపల్లి,22ఆగష్టు,ప్రభాతవార్త:** త్రైత సిద్ధాంత ప్రభోధ సేవాసమితి హిదూ జ్ఞానవేదిక నల్లగొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో కొండమల్లేపల్లిలో శుక్రవారం శ్రీ కృష్ణ భగవానుని ప్రతిమ ఊరేగింపుతో శ్రీ కృష్ణాష్టమి వేడుకల ముగిశాయి.శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకుని కొండమల్లేపల్లిలోని నల్లగొండ రోడ్డు పాత ఎస్ఎల్‌బిసి ఆఫీస్‌వద్ద ఏర్పాటుచేసిన స్వామివారి ప్రతిమకు జ్ఞానరీత్యా నిత్యపూజలు, భగవద్గీత పారాయణం కార్యక్రమాలు నిర్వహించి,శుక్రవారం కొండమల్లేపల్లిలోని వివిధ ప్రాంతాలలో ఊరేగింపు అంగరంగవైభవంగా నిర్వహించారు.కృష్ణుడు భగద్గీత ద్వారా మానవాళికి జ్ఞానాన్ని అందించారని ఈ సందర్బంగాప్రభోద సేవా సమితి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకుడు,అధ్యక్షుడు ఆంజనేయులు, పగిడిమర్రి వెంకటేశం,,మేకల చంద్రమౌళి,చక్రధర్, తిరుమలేష్, రంగారెడ్డి, పరమేష్,అశోక్,నరసింహ,జాల సైదులు,కాశయ్య,నరసింహారావు,పోటు వెంకటేశ్వరునంల,వెంకటమ్మ,మమత,సరిత,లలిత,పార్వతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల మంజూరు పత్రాలు పంపిణి



**నాంపల్లి,22ఆగష్టు,ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం,స్వచ్ఛభారత్ పనులు ప్రారంభానికి పనుల జాతరలో భాగంగా నాంపల్లి మండలంలోని 32 గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారి అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో గ్రామానికి అవసరమ్యే వివిద పనుల మంజూరు పత్రాలను అందజేశారు.ఇంకుడు గుంతలు,సిసి రోడ్లు,అంగన్వాడీ కేంద్రాలు,పర్చులేషన్ ట్యాంకు నిర్మాణాలు ఉపాధిహామీ పనులలో చేయవచ్చని ఎంపిడివో శర్మ తెలిపారు.ఉపాధిహామీ ద్వారా చేయగలిగే వివిద పనులను వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిప ప్రత్యేక అధికారి వాజిద్,ఎంపిడివో ఝాన్సీ,ఏపివో గుంటుక వెంకటేశం,ఈసి లింగయ్య,టిఏలు భాస్కర్,నాగయ్య, అంజయ్య, గోపాల్, పిఎస్‌లు వెంకటేష్,పెద్దయ్య,అజయ్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మతల్లి బోనాల వైభవం..



**చండూరు రూరల్,22ఆగష్టు,ప్రభాతవార్త:** చండూరు మండలంలోగల అంగడిపేట గ్రామంలో ముత్యాలమ్మ బోనాలను గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సంప్రదాయం ప్రకారం గ్రామ పెద్దలు,స్త్రీ,పురుషులు తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.రంగురంగుల వస్త్రధారణలో మహిళలు తలపై బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా పాల్గొనగా,యువకులు డప్పులమోతతో,నృత్యాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.అమ్మవారి గుడినుండి ప్రారంభమైన ఊరేగింపు ప్రధాన వీధులగుండా కొనసాగి,తిరిగి ఆలయ ప్రాంగణానికి చేరింది.ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణంలో నిండిపోయింది.స్థానికులేకాకుండా పరిసరప్రాంతాల భక్తులు కూడా పెద్ద ఎత్తున విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయకమిటీ,యువత,సంఘాలు,గ్రామపెద్దలు సమన్వయంతో పనిచేయడా,ప్రజల సహకారం విశేషంగా లభించింది.

## బిజెపి నాయకుల అరెస్టు హేయమైన చర్య..

**చండూరు,22ఆగష్టు,ప్రభాతవార్త:**



భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముట్టడి సందర్భంగా శుక్రవారం పోలీసులు బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని,బిజెవైఎం రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి,బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా పాలనను గాలికి వదిలేసిందని విమర్శించారు.ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిజెపి నాయకులను అరెస్టు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతునొక్కుతుందని మండిపడ్డారు.కాంగ్రెస్ ఎన్నికలముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయకుండా ప్రశ్నించే నాయకులపై అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికమన్నారు.దీని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలన్నారు.ఇప్పటికూనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆంధోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## భగత్‌సింగ్ నగర్‌లో బోనాలు

**చండూరు,22ఆగష్టు,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపల్‌లో గల భగత్‌సింగ్ నగర్‌లో మహిళలు అధిక సంఖ్యలో ముత్యాలమ్మతల్లికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా భారీగా ముత్యాలమ్మగుడికి చేరుకుని మహిళలు తీసుకొచ్చిన నైవేధ్యాన్ని సమర్పించారు.కార్యక్రమంలో కాలనీ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్రా అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఊరూరా పనుల జాతర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ కార్యాలయం భవనానికి, వెలిమినేడు గ్రామ పరిధిలోని సుర్కంటిగూడెంలో సీఆర్ఆర్ రూ. 84లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మండలంలోని ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాల్వల ద్వారా రైతాంగానికి త్వరలోనే సాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పేద లందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అందజేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన నాగార్జున సాగర్ డ్యాం నేటికీ చెక్కుచెదరలేదని, మూడేళ్ల క్రితం బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోతుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ పథకం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా చేసే పథకం, రైతు భరోసా వంటివి ప్రవేశపెట్టి అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ శేఖర్ రెడ్డి, ఎంపీడీవో జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు లింగస్వామి, పరమేష్, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదమోహన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ బుర్రి రవీంధర్ రెడ్డి, దేశబోయిన మల్లమ్మ, మాజీ ఉపసర్పంచ్ సాగర్ల నరేష్, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ్మా, నాయకులు జనగాం రవీందర్ గౌడ్, అంతటి నర్సింహా గౌడ్, బట్టు అయిలేష్, కొంపెల్లి వెంకట్ రెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి, అంశల సత్యనారాయణ, కాటం సత్తయ్య, మేడి శ్రీను, గోలి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక

## చిన్నకాపర్తి సౌమ్య విద్యామందిర్ లో బోనాల సందడి



**చిట్యాల రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని ఎస్ వీఎం పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ( ఎస్ వీఎం) పాఠశాలలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాల పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, తమ ఇళ్ల నుంచి ప్రత్యేకంగా అలంకరించిన బోనం కుండలను తలపై ఎత్తుకుని పాఠశాలకు చేరుకున్నారు. అనంతరం విద్యార్థులు శివసత్తుల పూనకాలు.. పోతరాజు విన్యాసాల ప్రదర్శనలు, డప్పు చప్పుళ్ల మధ్య బోనాలతో ముత్యాలమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. ఆలయంలో ప్రదక్షిణలు చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి బోనం, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు. విద్యార్థుల వేష ధారణలు, పోతారాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. అంతకుముందు పాఠశాల ఆవరణలో విద్యార్థులు డీజే పాటలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి డైరెక్టర్ రవీందర్ మాట్లాడుతూ పాఠశాలలో బోనాల పండగను నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మన పండగలు, సంప్రదాయం గురించి తెలుసుకోవడంతో పాటు మానసికోల్లాసం పెరుగుతుందని తెలిపారు. బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్, ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, కోనేటి యాదగిరి, సూరోజు హర్షిణి, విద్యార్థులు ఆనంది, వర్షిత, జ్యోతి, దివ్య, ఇందు, సుప్రీత్, శివతేజ, ప్రణీత్, కార్తీక్, మోక్షజ్ఞ, కావ్య, శృతి, హన్సిక, తదితరులు పాల్గొన్నారు.



# కనకదుర్గ అమ్మవారికి క్షీరాభిషేకం

## పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు



**చిట్యాల, ఆగస్టు 22, ప్రభాతవార్త** శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా పట్టణంలోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి 108 లీటర్ల ఆవుపాలతో క్షీరాభిషేకం జరిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వచనాలతో ఎమ్మెల్యే దంపతులను సత్క రించారు. మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సీఐ నాగరాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, గుడిపాటి లక్ష్మి నరసయ్య, పాటి మాధవరెడ్డి, తెరటుపల్లి హనుమంతు, పందిరి రమేష్, బెల్లి సత్తయ్య, బాదం బిక్షపతి, పోల యాదగిరి, ఎద్దులపురి కృష్ణ, బొబ్బల రామ్ రెడ్డి, దుబ్బాక అమరేందర్ రెడ్డి, కొసనం అశోక్, కాచం కృష్ణయ్య, బూర్గు కృష్ణయ్య, ఏర్పుల పరమేష్, సిలువేరు శేఖర్, రేముడాల మధు, జంపాల వెంకన్న, జిట్ట రవి, రావుల విజయ భాస్కర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు గంజి వెంకటేశం, వరకాంతం నర్సిరెడ్డి, జిట్ట సాయిలు, ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహ అర్చకులు గోవిందు శర్మ, శుభం మిశ్రా, దుర్గేష్, సూరజ్ తదితరులు ఉన్నారు.




# సెక్రటేరియట్ ముట్టడికి వెళ్తుండగా బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

చిట్యాల, ఆగస్టు 22, ప్రభాతవార్త



సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లకుండా బీజేపీ నాయకులను శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. అధికారంలోకి రావడానికి ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా రాజకీయ పబ్బం గడుపుతున్నారు. హామీలు నెరవేరేంతవరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరెళ్ల శ్రీను, బీజేపీ నాయకులు జయరాపు రామకృష్ణ, తీగల శివ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన కేతేపల్లి పోలీసులు

ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 22



సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లకుండా బీజేపీ నాయకులను శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు, దుర్మార్గపు కాంగ్రెస్ పాలన నుండి హైదరాబాదును రక్షించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, నేపథ్యంలో ఈరోజు ఉదయం బిజెపి నాయకులను ముందస్తు పోలీసులు అరెస్టు అరెస్టు చేసి కేతేపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లడం జరిగింది, ఉపాధ్యక్షురాలు అనిత ఈ విధంగా మాట్లాడుతూ బిజెపి నాయకులు ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మా ఉద్యమాలు ఆపలేరు అని అన్నారు, పోలీసులను అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనులు చేస్తున్నారు అని మండిపడ్డారు, హామీలు ఇచ్చేంతవరకు మా పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు, అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా రాజకీయ పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరేంతవరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు. ఓబీసీ జిల్లా నాయకుడు తాడోజు నర్సమ్మాచారీ చారి,మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు వీరబోయిన నాగయ్య యాదవ్, బిజెపి నాయకుడు రాఘవ తదితర, నాయకులను, ముందస్తు అరెస్టు చేసి తీసుకెళ్లారు.

# బిజెపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 22** నకిరేకల్ పట్టణంలోనిఈరోజు సెక్రటేరియట్ ముట్టడి లో భాగంగా హౌస్ అరెస్టు చేసిన పోలీస్ వారు, మేము ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఎక్కడికక్కడ నిర్బంధాలు అరెస్టులు అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తుంది,అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు అమలు చేయడం లేదని పథకాలు అమలు చేసేంతవరకు మా పోరాట అ గదని హెచ్చరించారు, జిల్లా నాయకులు పల్స శ్రీనివాస్ గౌడ్, జిల్లా దాకయ్య అద్యక్షుడు, జీ మురళి, కాడింగు నాగరాజు, గట్టు శ్రీకాంత్ కారింగుల యాదగిరి, అరెస్టు,నాయకులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు.



# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ

**రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 22, ప్రభాత వార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదని నాడు అబద్ధపు ప్రచారం చేశారని, గతంలో స్వయంగా నేను సబ్ స్టేషన్ వెళ్లి లాగ్ బుక్ లు చెక్ చేస్తే 12 గంటలు మాత్రమే ఇస్తున్నామని అన్నారని, కానీ 24 గంటలు అని గత ప్రభుత్వం ప్రచారం చేసు కుందని రోడ్లు భవనాలు మరియు సినిమాటో గ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్నామని వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నంబర్ వన్ గా నిలిచిందని తెలిపారు.ఈ థర్మల్ ప్రాజెక్ట్ లో తాతల కాలం నుండి వచ్చిన భూమిని త్యాగం చేసిన వారు ఉన్నారని వారి త్యాగాన్ని వెలకట్టలేమని,ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.ఆ ప్రాంతంలో మెరుగైన రోడ్లు వేసుకోబోతున్నామని ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నల్గొండలో నిర్మిస్తున్నామని, ఈ ప్రాంతంలో కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం ను కోరుతున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మేము ఇస్తున్న ఉద్యోగ నియామక పత్రాలపై దుష్ప్రచారం చేస్తున్నారు.మీరు ఉద్యోగాలు ఇచ్చి, నియామక పత్రాలు ఇస్తామంటే మేము ఏమైనా అడ్డుకున్నామా..?మీరు ఇవ్వలేదు కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో నేడు ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చుకుంటున్నామన్నారు.ఇప్పుడు ఉద్యోగం పొందిన వారు 10 నుండి 5గంటల వరకు జాబ్ లాగా ఉండకూడదనిభవిష్యత్ లో పొల్యూషన్ ను ఎదుర్కొనేలా ఇన్నోవేటివ్ గా ఆలోచించాలని, టెక్నాలజీ ఎంత పెరిగిన మానవ మేధస్సు అవసరం ఉన్నదన్నారు.అదనపు పాయింట్స్ తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నల్గొండ జిల్లా, దామరచర్ల మండల్లోని వీర్లపాలెం గ్రామంలో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం(5800 మెగావాట్ల = 4000 మెగావాట్లు) ను నిర్మిస్తోందని,సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించిన ఈ బొగ్గు ఆధారిత ప్రాజెక్ట్ 2,800 ఎకరాలలో విస్తరించి ఉందని, తెలంగాణ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తులో విద్యుత్ అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.ప్రస్తుతం, దేశవ్యాప్తంగా, మొత్తం 29,000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 22 థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. వాటిలో యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ అతిపెద్దది. తెలంగాణకు ఇది ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ అన్నారు.యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం వద్ద ప్రణాళిక చేయబడిన ఐదు యూనిట్లలో, రెండు యూనిట్లు ఇప్పటికే ప్రారంభించి దేశానికి అంకితం చేశామని, నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నాయని మిగిలిన మూడు యూనిట్లు త్వరలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించ టానికి పనులు శరవేగంతో జరుగుతున్నాయని తెలిపారు.ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం తమ భూమిని, ఇల్లు కోల్పోయిన వారికి పరిహారం అందించటం జరిగిందని వారి త్యాగాలకు గుర్తింపుగా, టీజీ జెన్కో ఉపాధి అవకాశాలను కల్పించాలని నిర్ణయించిందని అందులో భాగంగా.. ఏప్రిల్ 4 తేదీ, 2025 న మొదటి విడతగా 112 మంది ఇల్లు కోల్పోయిన వారికి నియామక పత్రాలు ఇచ్చామన్నారు. అందులో భాగంగా..జె పిఏ39,జూనియర్ అసిస్టెంట్21, ఆఫీసు సబార్డినేట్31హౌస్ కీపర్ 21 మంది నియామక పత్రాలు అందుకున్నారు. దానికి కొనసాగింపుగా ఇప్పుడు భూమిని కోల్పోయిన 335 రైతు కుటుంబాలకు ఇవాళ నియామక పత్రాలు ఇస్తున్నామన్నారు.అందులో భాగంగా..జె పి ఏ138,జూనియర్ అసిస్టెంట్స్ 53,ఆఫీసు సబర్డినేట్99,హౌస్ కీపర్45 మంది నియామక పత్రాలు అందుకుంటున్నారు.




## జి చెన్నారం గ్రామంలో పనుల జాతపశువుల షెడ్డు కు శంకుస్థాపన

*నల్గొండ రూరల్ ఆగస్టు 22, ప్రభాతవార్త:*



నల్గొండ మండల పరిధిలోని జి.చెన్నారం గ్రామంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల నుండి నిర్మించనున్న పశువుల షెడ్డు కు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఉప్పునూతల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిందని, లక్ష్యాన్ని సాధించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫరూక్, ఏపీవో స్వాతి, టెక్నికల్ అసిస్టెంట్ లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సునీత, ప్రత్యేక అధికారి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్టంపల్లి వాసికి ఓయూ డాక్టరేట్

*నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 22 :*



నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం పిట్టంపల్లి వాసి డాక్టరేట్ సాధించాడు. గ్రామానికి చెందిన అవుటు లింగయ్య భూలక్ష్మమ్మ దంపతుల కుమారుడు అవుటు సురేష్ కుమార్ ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ ఎం.కుమార్ చేతులతో డాక్టరేట్ అందుకున్నాడు. హైడ్రాలాజికల్, హైడ్రోకెమికల్ అసైన్ మెంట్ లో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని గ్రౌండ్ వాటర్ పై ప్రొఫెసర్ ఐ.పాండురంగారెడ్డి పర్యవేక్షణలో పరిశోధనలు చేసి విజయం సాధించారు. దీంతో ఉస్మానియా యూనివర్సిటీ సురేష్ కుమార్ కు డాక్టరేట్ అందించింది. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు, విద్యార్థులు, గ్రామస్తులు సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రకృతి పచ్చదనాల ఆరాధన తీజ్ ..

**జిల్లా అదనపు సెషన్స్ జడ్జి డా డి దుర్గాప్రసాద్.**



**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 22:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బంజారాల సాంప్రదాయ పండుగ ఘనంగా జరిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు సెషన్స్ న్యాయమూర్తి డా. డి. దుర్గా ప్రసాద్, ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి పచ్చదనాల ఆరాధన తీజ్ అని కొనియాడారు. మానవాళి ప్రకృతితో మమేకమై జీవించడం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ శ్రావణమాసంలో మొలకలు వృద్ధికి సూచిగా జరుపుతారన్నారు. తొమ్మిది రోజులపాటు సాగే ఉత్సవాల్లో బాలికలు గోధుమ నారు తొమ్మిది రోజులపాటు పెంచి పూజలు చేయడం సాంప్రదాయం. తీజ్ ప్రధానంగా శ్రావణ మాసంలో పెళ్లికాని ఆడపిల్లలు, వివాహిత మహిళలు జరుపుకునే పండుగ. సాంప్రదాయ పూజ కార్యక్రమాల అనంతరం అతిథులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డా మద్దిలేటి, ఐక్యూఏసీ డైరెక్టర్ డా రమేష్, డా కె ప్రేమ్సాగర్, డా రమేష్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందించాలి

**నల్లగొండ పట్టణ 1 టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 22:** పోలీస్ అధికారులు సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సత్వరమే సేవలు అందించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శుక్రవారంనల్లగొండ పట్టణ 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతుల వివరాలు గురించి సిఐ రాజశేఖర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, ఎస్ హెచ్ ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేసారు. అనంతరం, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ క్రైమ్ రికార్డ్, జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి, మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా, వారి పట్ల తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ పెట్రోలింగ్ సమయంలో, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా, జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందితులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి, గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి, కేసులు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ మోనిక, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్బి సీఐ రాము, ఎస్ఐలు గోపాల్ రావు, సైదులు, సతీష్, మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# మార్వాడీల అనైతిక వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలి

**పట్టణ మొబైల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన ..**

**ర్యాలీని అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు**



**నల్లగొండ, ప్రభాతవార్త ఆగస్టు 22 :** తెలంగాణ రాష్ట్రం తో పాటు నల్లగొండ జిల్లాలో మార్వాడీల అనైతిక వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలని పట్టణ మొబైల్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మార్వాడీలు గో బ్యాక్ అనే నినాదంతో ఓయూ విద్యార్థిని ఇచ్చిన పిలుపు మేరకు నల్లగొండలో పట్టణ మొబైల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి ర్యాలీ చేపట్టారు. నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో ఉన్న పూజిత అపార్ట్మెంట్ నుంచి ర్యాలీ ప్రారంభించగా నల్గొండ టూ టౌన్ పోలీసులు విషయాన్ని తెలుసుకుని అక్కడికి చేరుకొని పట్టణ మొబైల్ అసోసియేషన్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా మొబైల్ అసోసియేషన్ నాయకులు పలువురు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో మొబైల్ షాపులు నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి కల్పించకుండా కేవలం వారి ప్రాంతాలకు చెందిన వారిని నియమించుకొని పట్టణ ప్రజలను దోపిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి సెకండ్ క్వాలిటీ సెల్ఫోన్ మెటీరియల్సు తీసుకువచ్చి విక్రయించి లాభార్జన గడిస్తున్నారని ఆరోపించారు. వెంటనే తెలంగాణ తోపాటు నల్గొండ పట్టణంలో కూడా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లేకుంటే మార్వాడీలా వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో నియంత ప్రభుత్వం రాజ్యమేలుతుందని, అరెస్టులు నలగొండ వ్యాపారస్తులకు కొత్త ఏం కాదన్నారు. అక్రమ అరెస్టులతో గో బ్యాక్ మార్వాడి ఉద్యమంలో ఆపలేరంటూ హెచ్చరించారు. తెలంగాణలో బతకాలంటే తెలంగాణ ఉనికిని చాటుతూ మార్వాడీలు బత కాల్సిందేనని, హోల్సేల్ వ్యాపారాలు చేసే మార్వాడీలకు స్వాగతిస్తా మన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మురళి గౌడ్, కోశాధికారి రాజు, శ్రీధర్ రెడ్డి, వినోద్, నగేష్, కరుణాకర్ రెడ్డి, ఖలీల్ పాషా, రామాచారి, రవి, కిరణ్ లవకుమార్ తదితరులున్నారు. మా పొట్ట కొట్టడానికి వచ్చిన రిటైలర్ వ్యాపారులను తరిమి తరిమి కొడతాం...తస్మాత్ జాగ్రత్త.! అంటూ హెచ్చరించిన స్థానిక వ్యాపారస్తులు

# ప్రజల చెంతకే పాలన

**బీర్ల ఐలయ్య మార్నింగ్ వర్క్ తో ప్రజలతో మమైక్యం అవుతున్న: బీర్ల సంతోషం వ్యక్తపరుస్తున్న ప్రజలు..**

*బొమ్మలరామారం ఆగస్టు 22 ప్రభాతవార్త*





: ప్రజల చెంతకే పాలన తీసుకెళ్లాలని ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య వినూత్న కార్యక్రమం చేపట్టారు ప్రజా సమస్యల కోసం ప్రజలు నేరుగా ఎమ్మెల్యేను కలవాలంటే గ్రామస్థాయి నాయకులతో ఎమ్మెల్యే ఇంటికి పోవాల్సి న పరిస్థితి ఉంటుంది అలాంటి తరుణంలో పోయిన అపాయింట్మెంట్ దొరికే పరిస్థితి ఉండదు . అలాంటి వారికి నిరాశ నిస్పృహకు లోనవ్వకుండా జిల్లా యంత్రాంగాన్ని మండల యంత్రాంగాన్ని వెంటపెట్టుకొని మార్నింగ్ వాక్ అనే కార్యక్రమం మొదలుపెట్టారు అందులో భాగంగా శుక్రవారం నాడు ఉదయంబొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో ఉదయం 6 గంటల నుండి మార్నింగ్ వాక్ కార్యక్రమం మొదలుపెట్టి ఇంటింటికి తిరిగి వారి సమస్యలు తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడంతో ప్రజలలో ఆనందం నెలకొంది తమ గోడు వినడానికి నియోజకవర్గ ఎమ్మెల్యే రావడం సంతోషమని గ్రామ ప్రజలు అంటున్నారు... అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఏర్పడక గత ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇస్తామని చెప్పి ఆశపెట్టి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ఒక్కటంటే ఒక్కటి డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేద ఆడపడుచుకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని దాంట్లో భాగంగా ఆలేరు నియోజకవర్గంలో ఎక్కువగా ఇండ్లు మంజూరు చేసుకున్నామని బొమ్మలరామారం మండలంలోని మర్యాలలో గ్రామంలో ఇండ్లు మంజూరు చేసుకుందామని ఇక్కడ కూడా ఎవరైతే మొదటగా ఇల్లు పూర్తి చేస్తారో వారికి యటపోతు పట్టు వస్త్రాలతో ఘన సన్మానం చేస్తానని అన్నారు. ఆలేరు నియోజకవర్గం లో ఆయా గ్రామాలలో ఎవరైతే ముందుగా ఇందిరమ్మ ఇల్లు కడతారో వారికి ఇదే తరహాలో యాటపోతు పట్టు వస్త్రాలతో వారి సన్మానిస్తానని ఆయన అన్నారు. వికలాంగులకు ఇల్లు మంజూరై ఆర్థిక ఇబ్బందులు ఉంటే వారికి 50 బస్తాల సిమెంటును బీర్ల ఫౌండేషన్ ద్వారా అందిస్తానని అలాగే మహిళా సంఘాల ద్వారా చేయూతనందిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లలో బేస్మెంట్ వరకు పూర్తయిన వారికి అకౌంట్లో మొదటి విడత లక్ష రూపాయలు సబ్సిడీ రాకపోతే వెంటనే తన తెలియజేయాలని ఆయన అన్నారు. ఇల్లు త్వరగా పూర్తయితే ఐదు లక్షల రూపాయలు వెంటనే అకౌంట్లో పడేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో: మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి మల్లేశం భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్ మర్యాల మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి రాముడి జంగారెడ్డి మహిళ సీనియర్ నాయకురాలు ధీరావత్ సునీత కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు నాయక్ మరియు మండల జిల్లా అధికారులు పాల్గొన్నారు...

# మాట ఇచ్చినం నిలబెట్టుకున్నాం

**మహిళా అభివృద్ధితో కుటుంబం అభివృద్ధి..**

**. రేషన్ కార్డ్ లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేత.**

*.. బొమ్మలరామారం ఆగస్టు 22 ప్రభాతవార్త:*



ఎలక్షన్ సమయంలో ప్రతి ఇంటికి రేషన్ కార్డ్ ఇస్తామని మాట ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన మేము నిలబెట్టుకున్నామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలోని ఓం శివ ఫంక్షన్ హాల్ లో రేషన్ కార్డ్ లబ్ధిదారుల రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కొత్తగా ఇవ్వలేదని పది సంవత్సరాలుగా ప్రజలను మభ్యపెడుతూ నిరంకశపాలన చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలక్షన్ ముందు ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం తరపున సబ్సిడీ అందాలంటే రేషన్ కార్డు ప్రామాణికమని అలాంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా రేషన్ కార్డులు ఇస్తున్నామని ఇకముందు కూడా ఇస్తామని ఆయన అన్నారు. గ్రామాలలో కొత్తగా చాలా రేషన్ కార్డు వచ్చాయని ప్రతి ఒక్కరూ దాని సద్వినియోగం చేసుకోవాలని మునుముందు కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి స్కీమ్ మహిళల కోసమే మహిళా సోదరి మనుల కోసమే వారి పేరు మీదనే ప్రభుత్వం గృహజ్యోతి. మహాలక్ష్మి ఇ్ర.మహిళా శక్తి అనే స్కీములు పెట్టి మహిళా అభివృద్ధి కోసం సహకార సంఘాలతో పెట్రోల్ బంకులు చిరు వ్యాపారాలు చేపిస్తున్నామని వారు ఆర్థికంగా ఉంటే కుటుంబం ఆర్థిక బలంగా మారుతుందని ఆ ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్కీ మహిళా పేరుతో పెట్టి ఈ ప్రభుత్వం వారికి పెద్ద పీట వేస్తుందని ఆయన అన్నారుఅనంతరం లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు.... ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి. ఆర్డిఓ కృష్ణారెడ్డి. భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్ పైలెట్. భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్ ప్యాక్స్ చైర్మన్ పూజ బాల నరసింహ. ఎంపీడీవో రాజా త్రివిక్రమ. ఎమ్మార్వో శ్రీనివాసరావు. మండల పార్టీ అధ్యక్షులు సింగిర్ది మల్లేశం. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీరాముల నాయక్. మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ. సీనియర్ నాయకురాలు ధీరావత్ సునీత మాజీ సర్పంచ్ కవిత. మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# బిజెపి పోరాటాన్ని అరెస్టులతో ఆపలేరు

*బీబీనగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త*



:బిజెపి చేస్తున్న పోరాటాలను ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ఆపలేదని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపుమేరకు చలో సెక్రటేరియట్ కార్యక్రమ సందర్భంగా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులు కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి కేసులు ఎన్ని పెట్టిన బిజెపి నాయకులు వెనుకడుగు వేసేది లేదని అన్నారు. అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు మా పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షుడు కసగోని వంశీ గౌడ్, మండల ఉపాధ్యక్షులు కోతి ప్రదీప్ గౌడ్ ఉన్నారు.

# నిత్యవసర సరుకుల అందజేత

*బీబీనగర్ ఆగస్టు 22 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కాడిగళ్ళ రాములమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి గ్రామానికి చెందిన శ్రీరామ యూనియన్ షాప్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బండమీది బలరాం గౌడ్, ఉపాధ్యక్షులు చంద్ర గౌని రామకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి మోటే మహేష్, సంయుక్త కార్యదర్శి మద్దూరి నవీన్, గౌరవ సభ్యులు మునిగళ్ళ కృష్ణ , పంజాల శివ గౌడ్, కడెం వెంకటేష్, కడెం కృష్ణ కుమార్, జల్లి ప్రవీణ్ కడెం శివ, కాడిగళ్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.






# మండల వైద్యాధికారిని నియమించాలి

*అడ్డగూడూరు,ఆగస్టు 23 ప్రభాతవార్త*



:పట్టణ కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి లేక రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ అన్నారు. ఈమేరకు వారు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ లేక మండల ప్రజలు వర్షాకాల సీజనల్ వ్యాధులతో ఇబ్బందులకు గురవుతున్నారని వినతి పత్రంలో తెలిపారు. అడ్డగూడూరు పిహెచ్సిలో విధులు నిర్వహించే డాక్టర్ ప్రవీణ్ ను డిప్యూటేషన్ పై రాజాపేటకి పంపించారన్నారు. మారుమూల ప్రాంత హాస్పిటల్లో డాక్టర్ లు లేక ప్రజల ఆరోగ్యం కుంటుపడే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా వెంటనే వైద్యాధికారిని నియమించాలని కోరారు. వారి వెంట మాజీ పీఏసీఎస్ పొన్నాల వెంకటేశ్వర్లు, కొండంపేట మాజీ సర్పంచ్ ఇటికల కుమారస్వామి, హన్మకొండ ఆనందచారి తదితరులు పాల్గొన్నారు.

# గుండాల, నూనెగూడెం గ్రామాల మధ్య వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి



*గుండాల ,ఆగస్టు 22 ప్రభాతవార్త*

: గుండాల నూనెగూడెం గ్రామాల మధ్య వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ పిలుపుమేరకు పోరుబాటలో భాగంగా వాగుపై ఉన్న బ్రిడ్జిని పరిశీలించి మాట్లాడుతూ.భారీ వర్షాలు కురిసి వరదలు వచ్చినప్పుడల్లా గుండాల మండల కేంద్రం నుండి వస్తా కొండూరు, బండ కొత్తపల్లి, నూనె గూడెం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయనీ, దీంతో పాటు గుండాల ,దేవరుప్పుల మండలాలను కలుపుతూ.ఉన్న ఈ ప్రధాన రహదారి పై ఉన్న బ్రిడ్జిని రాష్ట్ర ప్రభుత్వం గత పదేళ్లుగా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు, ఈ బ్రిడ్జి నిర్మాణం కొరకు అనేకసార్లు రైతులు అఖిలపక్షాల ఆధ్వర్యంలో,ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకుపోవడం జరిగిందన్నారు .ఆందోళన కార్యక్రమాలు జరిగినప్పుడల్లా బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చి వదిలివేస్తున్నారని విమర్శించారు,గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు దాటిన బ్రిడ్జి నిర్మాణం నిధుల కేటాయింపు పై దృష్టి పెట్టడం లేదని అన్నారు.హై లెవెల్ బ్రిడ్జి సాధనకై రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో,సిపిఎం నాయకులు ఎండి .ఖలీల్, తునం సైదులు ,దార అనిల్ ,బొంత నరసింహ, శ్రీను ప్రశాంత్ పాల్గొన్నారు

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*మిర్యాలగూడ. ఆగస్టు 22 ప్రభాతవార్త*

పేద ప్రజలు నివసించే స్లామ్ ఏరియాలలో మోలిక వసతులు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు డిమాండ్ చేశారు. సిపిఎం అధ్యయన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రకాష్ నగర్ పాత కమ్యూనిటీ హాల్ కాల్వ కట్ట వద్ద ఉన్న ఇండ్ల వద్దకు వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం కూలి నాలి పని చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు.ఆ ప్రాంతాలలో రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని.అకాల వర్షాల కారణంగా గుంతల్లో వర్షపు నీరు చేరి కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.



వీధి దీపాలు వెలగక అందాకారంలో కాలం వెలదీస్తున్నారని తక్షణమే మోలిక సదుపాయాలు కల్పన కోసం మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేశిరాం నాయక్, నిరంజన్, కుంచం లింగయ్య, కంచర్ల ఊర్మిళ, వెంకటయ్య, సుకన్య, శిల్పా, లక్ష్మమ్మ, అంజయ్య, మేకల కాశమ్మా, రాజీలు, యాదమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## శాస్త్రీయ విధానంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

*మిర్యాలగూడ. ఆగస్టు 22 ప్రభాతవార్త*

ప్రశ్నించడం ద్వారా పలు విషయాలను తెలుసుకోవచ్చని తెలంగాణ విద్యా వికాస వేదిక నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథం అనే అంశం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంత్రగాళ్ళు తంత్రగాళ్ల పేరుతో వచ్చి పేద ప్రజలను మోసం చేస్తున్న వారిని నమ్మ వద్దన్నారు. సామాజికవేత్త డాక్టర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి మ్యాజిక్ ద్వారా సైన్స్ పై అవగాహన కల్పించారు.




ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్,అనిత జ్యోతి, ధనలక్ష్మి ్మ, అశ్విని, స్పందన, బేబీ రాణి,కాంతయ్య,స్వామి,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దుకై ఐక్యం గా ఉద్యమిద్దాం

*త్రిపురారం.ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టం ( సిపిఎస్)ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ( ఓ పి ఎస్ ) ను అమలుపరిచే దాకా ఐక్యంగా ఉద్యమిద్దా మని పిఆర్టియు మండల అధ్యక్షులు పులిపాటి సత్యనారాయణ అన్నారు. సిపిఎస్ రద్దు కోరుతు సెప్టెంబర్ 1న హైదరాబాదులో చేపట్టిన మహా ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ నిర్వహించిన సన్నాహా క సమావేశంలో మహా ధర్నా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సిపిఎస్ రద్దు కొరకు నిర్వహిస్తున్న ఈ మహా ధర్నా కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ



వర్గాలు వేలాదిగా తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, ఉపాధ్యాయులు సైదయ్య లక్ష్మీ ్మ మాలోత్ దశరథ్ నాయక్, శ్రీనివాస్, విజయలక్ష్మి ్మ, నరేందర్, ఝాన్సీ, లలిత, విజయ, రాము, తిరుపతమ్మ తదితరులున్నారు.

## అక్రమ అరెస్టులు అ ప్రజాస్వామికం. బిజెపి

*త్రిపురారం. ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్నారని సమాచారంతో బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అ ప్రజాస్వామ్యమని ఆ పార్టీ మండల అధ్యక్ష,కార్యదర్శులు రెమడాల రమేష్, మెరుగు మహేష్ లు అన్నారు. శుక్రవారం ముందస్తు అరెస్టులతో ఆ పార్టీ నాయకులను కార్యకర్తలు పోలీస్ స్టేషన్ తరలించి వ్యక్తిగత పూచికత్తు పై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచకుండా కాలయాపన చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అర్హులకు అవకాశం కల్పించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు హుస్సే న్, మహేష్, నాగరాజు, హరీష్, కృష్ణ తదితరులున్నారు.

## పిఆర్టీయూ పోస్టర్ ఆవిష్కరణ

*మాడుగులపల్లి, ఆగస్టు 22ప్రభాతవార్త*



సీపిఎస్ అంతం, పిఆర్టీయూ పంతం,అనే నినాదం తో సెప్టెంబర్ 1న, హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద తల పెట్టిన ఉపాధ్యాయ మహా ధర్నాకు ప్రతి ఒక్కరు రావాలని పిఆర్టీయూ ఆధ్వర్యంలో, తల పెట్టిన మహాధర్నా పోస్టర్ ను, మాడుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల విద్యాధికారి సీ ఎచ్ వెంకటమ్మతో కలసి ఆవిష్కరించిన,(పిఆర్టీయూ )ప్రోగ్రెస్సివ్ రికగ్నైజడ్ టీచర్స్ యూనియన్ మండల శాఖ బాధ్యులు మద్దిరాల నిరంజన్ రెడ్డి, సయ్యద్ రావుఫ్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై సీపీఎం పోరుబాట

*మాడుగులపల్లి, ఆగస్టు 22ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని దాచారం, నారాయణ పురం, పెద్దపాడు ,పూసలపాడు,చెరువు పల్లి, మాచన పల్లి గ్రామాలలో ఉన్న లింక్ రోడ్లు, వాగులు, వంకల వద్ద వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లే దారులు వరద కు కొట్టుకు పోయి కంకర తేలి రాక పోకలకు ఇబ్బందిగా ఉన్నదనికావున మండలంలోని పలుగ్రామాల నుంచి మండల కేంద్రానికి రావాలంటే రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్ల మారమ్మతులు చేయాలనీ, లేని పక్షం లో సిపిఐఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించాల్సి ఉంటుందని సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముది రెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడారు.కార్యక్రమం ఆయన వెంట సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, దేవి రెడ్డి అశోక్ రెడ్డి, పుల్లెంల శ్రీకర్ నాగమణి, నాగయ్య తదితరులున్నారు.






## పవర్ ప్లాంట్ భూనిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు

*మిర్యాలగూడ. ఆగస్టు 22 ప్రభాతవార్త:*



నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆర్ !!బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిల చేతుల మీదుగా325 మందికి నియామక పత్రాలను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు భూములు కోల్పోయిన వందలాది కుటుంబాల నిరక్ష ్యం చేసి ఇచ్చిన హామీని నెరవేర్చకుండా వ్యవహరించారన్నారు. తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఏర్పడిన వెంటనే పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు పవర్ స్టేషన్ పరిసర గ్రామాలలో ప్రజలకు సదుపాయాల కల్పనకు ఎంతో కృషి చేసిందన్నారు.సి ఎస్ ఆర్ నిధుల ద్వారా గ్రామాలలో మంచినీటి సదుపాయం, పాఠశాలలు ఆస్పత్రులు రహదారుల ఏర్పాటు కొరకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దామరచర్ల మండలంలో అనేక మారుమూల గ్రామాల గ్రామాల చుట్టూ ఎన్నో పరిశ్రమలు ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. ఇప్పటివరకు మొత్తం 500 మంది భూ నిర్వాసితులకు ఉద్యోగాల కల్పనకు అవసరమైన చర్యలను తీసుకోవడంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ లు ప్రత్యేక చొరవ చూపారన్నారని అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న సమయంలో భావోద్వేగానికి గురై ఈ ప్రాంత ప్రజా ప్రతినిధిగా తాను ఎంతో గర్వపడుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయ క్. సీనియర్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ తదితరులున్నారు.

## బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ, ఆగస్టు 22 ప్రభాతవార్త మిర్యాలగూడ పట్టణంలో బంధన్ బ్యాంక్ యూనిట్ లో 10వ వారికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్ ఏపూరి అనిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా మేనేజర్ జుంజునూరి హరీష్ హాజరుఅయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంధన్ బ్యాంక్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే పీఎంజేడీ వై, పీఎంజే జీబివై,పి ఏం ఎస్ బి వై వంటి పథకాల ద్వారా అందించే సేవలు వివరించారు. బీమా పై విశిష్టతను వివరించారు. సిబిల్ స్కోర్ గురించి తెలిపి, సిబిల్ లేకపోతే వచ్చే నష్టాలు తెలియిజేశారు. అలాగే బంధన్ బ్యాంక్ అందించే ఎఫ్ డి,ఆర్ డి సేవలు, రుణాల గురించి తెలిపారు. తమ బ్యాంకును ఆదరిస్తున్న వినియోగదారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఉమ, వెంకటేష్, గోపి, సందీప్, మతీన్, శిరీష, రాజేష్. బ్యాంక్ కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

*మాడుగులపల్లి, ఆగస్టు 22ప్రభాత వార్త*

ధర్మాపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం నాడు భూమి పూజ చేసిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవనం శిదిలావస్థ కు చేరడంతో, గ్రామం లో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి స్థానిక నాయకుల తో కలసి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమం లో అయన వెంట టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, సైదిరెడ్డి, భాస్కర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు మొదలగువారున్నారు.

## సేవకు చిరునామా చిరంజీవి కొండ సైదులు

*గరిడేపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :*



ప్రజలకు అందించే సేవలకు చిరునామా గా ప్రముఖ నటుడు పద్మ విభూషణ్ చిరంజీవి నిలుస్తారని మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు కొండ సైదులు గౌడ్ అన్నారు. మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో చిరంజీవి అభిమాన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి కేవలం నటుడుగానే కాక ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోతాడని తెలిపారు. నటుడుగా రాణిస్తూ మరోవైపు సమాజ సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రక్తదానం నేత్రదానం లాంటి సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. సమాజానికి తాను సేవ చేయడమే కాక తన అభిమానులతో కూడా సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు అయ్యే విధంగా తీర్చిదిద్దటం ఆయనకే చెల్లిందన్నారు. ఇంతింతై వటుడింతై అన్న చందంగా సినీ ప్రపంచంలో ఎవరి అండ లేకుండా స్వయంకృషితో ఎదిగి అందరి అభిమానాలను పొందిన వ్యక్తిగా ఈరోజు చిరంజీవి నిలిచారని తెలిపారు. సినీ ప్రపంచంలో, సమాజంలో ఆయన అందించిన సేవలను, నటనను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారం పద్మ విభీషణుతో సత్కరించగా, గిన్నిస్ బుక్ లో చోటు దక్కించుకోవడం మరో విశేషం అన్నారు. చిరంజీవి ముందు ముందు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షి స్తూ ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం నాయకులు తోడేటి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి ఉపేందర్ రెడ్డి, గోలి హుస్సేన్, బెజ్జం రమేష్, రేవూరి వీరస్వామి, షేక్ రంజాన్, రేవూరి సైదులు, మాధ వీరబాబు, గోలి మదార్, గూడెపు యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు ఎలక సైదిరెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 3వ మహాసభలను జయప్రదం చేయండి

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 22, ప్రభాత వార్త:*

సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం సూర్యా పేట జిల్లా మూడో మహాసభ సెప్టెంబర్ 1న జిల్లాలో ని తుంగతుర్తి పట్టణంలో జరుగుతుందని మహాసభ కు మండ లంలో ని అన్ని గ్రామాల భవన నిర్మా ణ కార్మికులు కదలి వచ్చి జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే ముస్తఫా పిలుపునిచ్చారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణం లో భవన నిర్మా ణ కార్మిక సంఘం సమా వేశంలో ఆయన మాట్లాడుతూ అంద మైన భవనాలు బహుళ అంత స్తులు నిర్మిస్తున్న నిర్మాణ రంగం లో పనిచే స్తున్నటువంటి తాపీ మేస్త్రు లు, మట్టి పని, రాడ్ బిల్డింగ్, సెంట్రింగ్, కాంక్రీట్, పెయింటర్స్ కార్పెంటర్స్, ప్లంబర్స్, మార్బుల్స్, టైల్స్, ఇతర నిర్మాణ రంగం కార్మికులు అంతా హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్య మించాలని అన్నారు . జిల్లా వ్యాప్తం గా పెండింగ్లో ఉన్న క్లైములను తక్షణమే పరిష్కరించాలని 50 సంవ త్సరాలు దాటిన కార్మికుడికి తొమ్మిది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కోరా రు. కార్మికులకు పనిముట్ల కొరకు ఆర్థిక సహాయం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించా లని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మహిళలపై జరుగుతున్న అత్యాచా రాలను నిరోధించాలని కోరారు. ఈ సమావేశం లో జానీపాషా, శాంతయ్య నారాయణ వెంకట్ నర్సు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మీయ భరోసా పథకం వెంటనే అమలు చేయాలి

*హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 22, ప్రభాతవా*

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రూ. 12వేలు వెంటనే అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హుజూర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12000 వేల ఆర్థిక సహాయం,ఒంటరి మహిళలకు రూ.2500 అందిస్తామని చెప్పి ,అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు కాలేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని , ఇండ్ల మంజూరులో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు షేక్. సైదా, తేనె. లింగమ్మ, పోసనబోయిన. భద్రమ్మ ,గోవిందమ్మ ,కనకదుర్గ,వీర కుమారి ,ఉపేంద్ర, వీరమ్మ, అంజమ్మ ,వెంకటరమణ, ఎంకమ్మ, సోమ .వెంకటరమణ,లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీకి సన్మానం



*నేరేడుచర్ల ఆగస్టు 22 ప్రభాతవార్త*

ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మేడారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఉపాధి కూలీని సన్మానించారు. ఒక వికలాంగుల కూలీకి, బాగా పనిచేసినటువంటి ఎంపీడబ్ల్యు వర్కర్ గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా చెట్లు నాటిన రైతులు లేదా కూలీలలో ఒకరికి ఎక్కువ పని దినాలు పనిచేసి గ్రామంలో మంచిగా పని చేసినట్టు కూలిపేరబోయిన శ్రీను ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి హరి సింగ్ ,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, నాయకులు పారేపల్లి సత్యనారాయణ,మామిడి వెంకటేశ్వరు, పేరబోయిన మల్లయ్య,మామిడి నరసయ్య,ముక్కంటి,సురేష్,పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకంతో మహిళలకు జీవనోపాధి

*గరిడేపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మహిళలకు జీవనోపాధి కలుగుతుందని మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో శుక్రవారం కింద చేపట్టిన జీవనోపాధి అభివృద్ధి పనులను లబ్ధిదారులచే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసాలో భాగంగా వ్యక్తిగత పనులకు ఆర్థిక తోడ్పాటును అందిస్తారని తెలిపారు. దీనిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గరిడేపల్లి లో ఈ పథకం ద్వారా నిర్మించిన పశువుల కొట్టాలను లబ్ధిదారులు గుండు కలమ్మ, మండవ శాంత ల చేతుల మీదుగా ప్రారంభించారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించారు. ఉపాధి హామీలు ఎక్కువ రోజులు పనిచేసిన కానుగు పద్మ, గ్రామపంచాయతీ సిబ్బందిలో ఉత్తమ సేవ అందించిన మల్టీ పర్పస్ వర్కర్లు మరియమ్మ, బిక్షం లను శాలువాతో సన్మానించారు. గ్రామ సభలో 2025 వ సంవత్సరం పనుల జాతర పై వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, ఏ పీ ఓ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండ్యం శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పెండెం ముత్యాలు గౌడ్, డైరెక్టర్ గట్టి కోప్పల లక్ష్మారెడ్డి, బండా నర్సిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోతే సరిత, బిల్ కలెక్టర్ నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్స్ కు 30 వరకు గడువు

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 22, ప్రభాత వార్త:*

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 202526 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సులలో అతి తక్కువ ఫీజులతో అడ్మిషన్లు పొంది చదివేందుకు ఈనెల 30 చివరి తేదీ అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి. ధర్మానాయక్ తెలిపారు. హుజూర్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ స్డడీ సెంటర్ లో ప్రిన్సిపల్ సోమ పంగు రామారావు అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడు తూ అతి తక్కువ పీజుతో దేశంలో ఏ యూనివర్సిటీ అందించని ఉన్నత విద్యను కేవలం బి.ఆర్.ఓయు లో అన్ని రకాల డిగ్రీ పీజీ కోర్సులలో చదువుకునేదుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు .యూనివర్సిటీ వి సి డాక్టర్ గంట చక్రపాణి తీసుకున్న నిర్ణ యంతో సమత ఉచిత అడ్మిషన్లు నిపుణ ఫెలోషిప్లు ఇవ్వబోతున్నామన్నారు. తెలంగాణలో ట్రాన్స్ జెండర్ల తోపాటు దివ్యాంగులు, వెనుకబడిన వర్గాలైన గొండు కోయ, చెంచు ఆది వాసులు ఎలాంటి ఫీజు లేకుండా ఉన్నత చదువులు చదువుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదేవిదంగా వివిధ కారణాల చేత తమ విద్యను మధ్యలో వదిలేసిన వారు, గృహిణిలు, ఉద్యోగస్తులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆసక్తి ఉన్న వారు ఎవరైనా యూని వర్సిటీ అందిస్తున్నటువంటి చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. అడ్మిష ప్రక్రియలో ప్రతి సంవత్సరం ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రథమ స్థానంలో ఉంటుందని ,విద్యార్థు లందరూ అడ్మిషన్ పొందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జర్నలిజం అండ్ మాస్ కమ్యూని కేషన్ అసిస్టెంట్ ప్రొపెసర్ డా కంభంపాటి యాదగిరి, సెంటర్ కోఆర్డినేటర్ బాలరాజు, జాక్టో భూక్యా సైదా కౌన్సిలర్లు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## హుజూర్ నగర్ వార్త

## శ్గాకాంబరి మాతగా శ్రీ విజయ దుర్గ

*న్గేరేడుచర్ల ఆగస్టు 22 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో అమ్మవారిని శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా సాయి సప్తగిరి కూరగాయల మార్కెట్ సహకారంతోశాకాంబరి మాతగా అలంకరించారు, ఆలయ పూజారి మొలుగు శ్రీనివాస చార్యుల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా వేదమంత్రాలతో పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేసి శాఖంబరి మాతగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, శ్రావణమాసం చివరి శుక్రవారం కావడం శాకంబరి అలంకారంలో అమ్మవారు దర్శనమివ్వడంతో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, భక్తులకు కావాల్సిన ఏర్పాటను ఆలయ కమిటీ పర్యవేక్షి ంచారు, ఆలయ పరిసర ప్రాంతం భక్తులతో కోలాహలంగా కనిపించింది

## నేరేడుచర్లలో బిజెపి నేతల అరెస్ట్

*నేరేడుచర్ల ఆగస్టు 22 ప్రభాతవా*



ప్రజాస్వామ్యబద్ధంగాప్రజా సమస్యలు ,మార్వాడి గో బ్యాక్ నినాదలకు నిరసన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోఅసెంబ్లీ ముట్టడికీ తరలి వెళ్తున్న బిజెపి నేతలను శుక్రవారం నేరడుచర్ల పోలీసులు అరెస్టు చేశారు,ఈ సందర్భంగా బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్తున్న బిజెపి నాయకులను అరెస్టు చేయడంప్రజాస్వామికమన్నారు,వేకువజామున నే అరెస్టు చేసి నిర్బంధించడం అమానుషమని పేర్కొన్నారు,అరెస్ట్ అయిన వారిలో బిజెపి రాష్ట్ర నాయకుడు బాల వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యుడు సంకలమద్దిసత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలంనాగయ్య ఉపాధ్యక్షులు జూలూరిఅశోక్, సీనియర్ నాయకులు తాళ్లూరిరమేష్ నాయుడు తదితరులు ఉన్నారు

## 82 వ రోజుకు చేరిన 100 రోజుల ప్రణాళి

*నేరేడుచర్ల ఆగస్టు 22 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న100 రోజుల ప్రణాళిక శుక్రవారం 82 వ రోజు కు చేరింది, స్థానిక4వ వార్డులోని రాజీవ్ నగర్ లో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తడి చెత్త పొడి చెత్త ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు, డెంగ్యూ మలేరియాపై ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా అవగాహన కల్పించారు,4వ వార్డులోని రాజీవ్ నగర్ ఏరియా నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు, పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు విధి వ్యాపారం సిఐజిగ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్పీలు సర్వే నిర్వహించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. చింతబండ బైపాస్ నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఓ జి.శ్రీనివాస రావు , కార్యాలయ, వార్డు అధికారులు, సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# పేదోడి ఆత్మ గౌరవానికి ప్రతీక రేషన్ కార్డు:విప్ బీర్ల ఐలయ్య

**తుర్కపల్లి ,ఆగస్టు 22, ప్రభాతవార్త:**

పేదోడి ఆత్మ గౌరవానికి ప్రతీక రేషన్ కార్డుని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రం లోని రంగా కన్వెన్షన్ హాల్లో ఆహార భద్రత నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో 1647 నూతన రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు.అదే విధంగా 7320 యూనిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులను అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. పేదోడి కడుపునిండాలి, కడుపు నిండా అన్నం తినాలని ఉద్దేశంతో ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వలేదని అన్నారు.ఆదాయం గల రాష్ట్రాన్ని పాలించి అప్పుల రాష్ట్రంగా రేవంత్ రెడ్డి కి అప్పచెప్పితే ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చెయ్యాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.ఆలేరు నియోజ



కవర్గంలో 3700 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు పనులు నడుస్తున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని అన్నారు.రాని వాళ్ల అధైర్య పడద్దని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని, ప్రతి ఒక్క పేదోడికి రేషన్ కార్డు ను అందజేస్తామని అన్నారు. రేషన్‌కార్డు లేని వారు మీసేవలో దరఖాస్తు చేసుకున్న 24 గంట ల్లోనే రేషన్ కార్డును అందజేస్తామని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో 24 గంటలు అందు బాటులో ఉండి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలను పర్యవేక్షిస్తూ రాష్ట్రంలో నియోజక వర్గాన్ని అగ్రగామిగా నిలుపుతానని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గం రెండవ స్థానంలో ఉందని అన్నారు.అందులో అందుకు అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వాలు నీళ్లు, నిధులు, నియామకం అని చెప్పి ఎలాంటి పనులు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఆరు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.రేషన్ కార్డు బియ్యంకే పరిమితం కాకుండా పదిలక్షల ఆరోగ్య శ్రీ, ఉచిత కరెంటు, 500 కే సిలిండర్ అనేక సంక్షేమ పథకాలు ముడిపడి ఉన్నాయని అన్నారు. గ్రామాల్లో 90 శాతం మందికి రేషన్ కార్డులు అందజేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి,ఆర్డిఓ కృష్ణారెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి,మండలస్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పి.జానయ్య, తహసిల్దార్ దేశనాయక్,ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనా వత్ శంకర్ నాయక్,మండల వర్కింగ్ ప్రెసి డెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్‌రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవ రూపల ఐలయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్,ఓబిసి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, బొత్త రాములు, పనగట్ల సుదర్శన్,యూత్ మండల అధ్యక్షుడు వల్లపు రమేష్ , సోన్నాయిల రఘు , ఎరుకల వెంకటేష్ గౌడ్, బో రెడ్డి హనుమంత రెడ్డి , బొరెడ్డి మహిపాల్ రెడ్డి , అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బేగంపేటలో కొనసాగుతున్న శ్రీ గురుచరిత్ర మహాగ్రంధ పఠనం

**రాజాపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో గురు పూర్ణిమ మొదలు ఏడు వారాలుగా ప్రతి శుక్ర వారం వేణుగోపాలస్వామి ఆలయంలో, దత్తాత్రేయ స్వరూపమైన మహా స్వాముల పురాణ పురుషుల, మహా పతివ్రతల ఆధ్యాత్మిక జ్ఞాన గురు మహిమలను తెలిపే శ్రీ గురు చరిత్ర మహా గ్రంధము హరికృష్ణ బృందం ద్వారా చెడుదీపు సత్యం గ్రామ భక్తులకు చదివి వినిపించారు. చివరివారంగా శుక్రవారం 52 అధ్యాయాలు పూర్తి చేశారు.

## పాల బిల్లులు చెల్లించే వరకు ఎన్నికలు నిర్వహించొద్దు

**మూడు రోజుల్లో బిల్లులు ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం**

**రైతులకు న్యాయం చేయని డైరెక్టర్లు రాజీనామా చేయాలి**

**రాజపేట పాలసొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్**

**రాజాపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మదర్ డైరీ బాకీ పడ్డ పాల బిల్లులను రెండు రోజుల రైతులకు చెల్లించకుంటే వెంటనే డైరెక్టర్లు రాజీనామా చేయాలని, అసమర్ధత డైరెక్టర్లు రైతులకు న్యాయం చేయడం లేదని, బిల్లులు ఇవ్వకపోతే మూడు రోజుల్లో ఆందోళన ఉధృతం చేస్తామని రాజాపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు.శుక్రవారం రాజపేటలో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బిల్లులను రైతులకు చెల్లించిన తర్వాతనే ఎలక్షన్ నోటిఫికేషన్ వేయాలని అన్నారు. ఇటీవల గెలిచిన ఆరుగురు డైరెక్టర్లు డైరీ కి ఉత్సవ విగ్రహాలుగా మిగిలారే తప్ప వారి నుంచి ఎలాంటి ఉపయోగం లేదని, ఎలక్షన్లో గెలిపిస్తే బిల్లులు సరైన సమయంలో ఇస్తామని ఆరోజు క్యాంపుల్లో చైర్మన్ సోదరులను మభ్య పెట్టి గెలిచారన్నారు. గెలిచి సంవత్సరం అయితున్న బిల్లులు పెరుగుతున్నాయని అసమర్ధతకు బాధ్యత వహించి డైరెక్టర్ పదవులకు రాజీనామా చేయాలని,బిల్లులు ఇచ్చిన తర్వాత తిరిగి ఎన్నికల్లో పాల్గొనాలన్నారు.



ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి మదర్ డైరీ ని ఆదుకోండి అని సమయం తీసుకోని మిమ్మల్ని రైతులెవరు నమ్మడం లేదని, విజయ డైరీ కి ఇచ్చిన మాదిరిగా గవర్నమెంట్ మదర్ డైరీ కి కూడా డబ్బులు ఇస్తే ఈ పరిస్థితి రైతులకు రాకుండా ఉండేదన్నారు. మీ అసమర్ధతతో రెండు జిల్లాలలో ఉన్నటువంటి గవర్నమెంట్ హాస్టల్లో మదర్ డైరీ పాలకు బదులు విజయ డైరీ పాలు వచ్చేలా చేశారని, దేవాలయాలలో కూడా విజయ నెయ్యి వస్తుందని,యాదగిరిగుట్టకు నెయ్యి విషయంలో ఆర్డర్ కాపీ తీసుకురాని అసమర్థత పాలకవర్గంగా మీరు మిగిలిపోయారన్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో బిల్లులు ఇవ్వకుంటే మదర్ డైరీ ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో చైర్మన్ లు పోసుకొండ దశరథ, నీల బిక్షపతి, నీల రాజు, పోసు గొండ మధు, రైతు సంఘం నాయకులు పులి చంద్రమోళి, యామ జగదీష్, బాబు, కాకల ఐలయ్య పాల్గొన్నారు.

## సుధాగాని ఫౌండేషన్ అధ్వర్యంలో ఐడి కార్డ్స్,పరీక్ష పాడ్స్ పంపిణీ

**మోటకొండూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



వామ్మోటకొండూర్ మండలంలోని చాడ గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థులందరికీ సుదగానీ ఫౌండేషన్ అధ్వర్యంలో సుదగాని జయసుధ హరిశంకర్ గౌడ్ శుక్రవారం ఐడి కార్డ్స్ ,పరీక్ష పాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు సుదగాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఐడి కార్డ్స్ , పరీక్ష పాడ్స్, మాస్కులు అందజేస్తు న్నామని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు యం.బాలగంగాధర్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు జె.యాదిరెడ్డి గ్రామస్తులు పబ్బతి కృష్ణారెడ్డి గారు ,విద్యార్థులు తల్లి దండ్రులు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపా ధ్యాయులు విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

**ఆలేరు, ఆగస్టు 22,ప్రభాతవార్త:**

మట్టి గణపతి విగ్రహాలను పూజించి, పర్యావరణ పరిరక్షణ కాపాడాలని ఐ వి ఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో తన స్వగృహంలో మట్టి వినాయకుడి తయారు చేయడం ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ఆధ్యాత్మిక రంగంలో గత 30 సంవత్సరాలు నుండి సేవలందిస్తూ ,సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి ఆంజనేయస్వామి తెలిపారు. మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి భువనగిరి పట్టణం, యాదగిరిగుట్ట, రాజాపేట, రఘునాథ్ పురం, ఆలేరు, మండలాల్లో గత పది సంవత్సరాల నుండి మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నది అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పసుపు



నూరు వీరేశం, వైశ్య సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు సముద్రాల కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు ఐత వెంకటేష్, జిల్లా నాయకులు సముద్రాల సత్యం, సిహెచ్ ప్రకాష్, గందె అంజయ్య, ఐ వి ఎఫ్ బోనగిరి జిల్లా అధ్యక్షుడు సరాబు సంతోష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగబండి జగదీష్, తాటికొండ ఉపేందర్, తోట ప్రశాంత్, పొద్దుటూరు ఉపేందర్, పడిగల రాజు, గంప శ్రీమన్నారాయణ, సముద్రాల రవి, వెంకటయ్య, భోగ సంతోష్, రావుల రవీందర్ రెడ్డి, బిజ్జాల విశ్వనాథం, చొప్పదండి శ్రీధర్, బాంబే రవి, ఎర్రం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో

**తుర్కపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమాన్ని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించినట్లు తెలిపారు. ఉత్తమ పారిశుధ్య కార్మికులను సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కూరెళ్ళ నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారికి వినతి

**రాజాపేట, ఆగస్టు 22 ,ప్రభాతవార్త:**

రాజాపేట మండలం పాము కుంట గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేదని, విద్యుత్తు దీపాలు వెలగడం లేదని ప్రత్యేక అధికారి చంద్రారెడ్డికి శుక్రవారం కాకల నవీన్, పట్నం గణేష్ లు వినతి పత్రం అందజేశారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలో నివేదిక సమర్పించాలి

**సూర్యాపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా అదన కలెక్టర్ పి రాంబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఐ కే పి, సహకార, మార్కెటింగ్ మెప్మా శాఖల అధికారులచే జిల్లా అదనపు కలెక్టర్ ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం అనుభవాలు దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తమ శాఖల పరిధిలో ఎన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలో నివేదిక



సమర్పించాలని అలాగే రైతులకు ప్రయోజనం చేయుట కొరకు తమ శాఖచే ఆటోమేటిక్ పాడి క్లీనర్స్ కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. డి ఆర్ డి ఏ పి డి వివి అప్పారావు, డి ఎస్ ఓ మోహన్ బాబు, డిసిఒ పద్మ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సంతోష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి అధికారులు సిబ్బంది తదితరులు ఈ సమావేశం లో పాల్గొన్నారు




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**తిరుమలగిరి ఆగస్టు 22 ప్రభాతవార్త.**

తిరుమలగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న



జయంతి సందర్భంగ తిరుమలగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ సర్వాయి పాపన్న గూర్చి వ్యాసరచన పోటీలు నిర్వహించి, లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ ఆర్థిక సహకారం తో కాలేజీ విద్యార్థులకు బహుమతులు మరియు నగదు పారితోషికము ప్రధానము చేసినారు అలాగే కాలేజీ ప్రిన్సిపాల్ కు సర్దార్ సర్వాయి పాపన్న ఫోటో ఫ్రేమ్ బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు లయన్ డా:మురళీధర్, క్లబ్ ప్రధానకార్యదర్శి లయన్ డా:డి. రమేష్ నాయక్, క్లబ్ ట్రెజరర్ లయన్ బి సుంధర్, లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, లయన్ ఐతే శ్రీనివాస్, లయన్ బుక్క శ్రీనివాస్, లయన్ నాగచారి, లయన్ సోమేష్, లయన్ గిరిగౌడ్, లయన్ గణేష్, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల లెక్చర్స్, గౌడ సంఘ అధ్యక్షులు గిలకత్తుల రాము గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్వాడీలు గో బ్యాక్ అంటూ స్థానిక వ్యాపారస్తులు నిరసన

**తుంగతుర్తి . ఆగస్టు 22. ప్రభాతవార్త:**

రాష్ట్రాల వ్యాపారులతో స్థానిక వ్యాపారులు నష్టపోతున్నారని వ్యాపారస్తులు అంటున్నారు. శుక్రవారం ఓయూ జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా మార్వాడిలు గో బ్యాక్ అంటూ వ్యాపారాల సంస్థలు స్వచ్ఛందంగా బంద్ చేసి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పై ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలైన రాజస్థాన్, గుజరాత్ , మహారాష్ట్ర వ్యాపారులు తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ స్థానిక వ్యాపారస్తులను నష్టపోయే విధంగా చేస్తున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల



వ్యాపారాలతో చిరు వ్యాపారస్తులు నష్టపోతున్నారని మార్వాడీల దౌర్జన్యం రోజు రోజుకు పెరిగిపోతుందని అన్నారు. అనంతరం తహసిల్దార్ దయానందానికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు స్వర్గం మల్లయ్య ,శ్రీనివాస్, కర్ణాకర్ ,అశోక్ ,మధు ,సుభాష్ ,సురేష్ ,చంద్రమోళి, రాము ,నరసయ్య, సంజీవ ,సుధాకర్ ,రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడేది జర్నలిజం

**తుంగతుర్తి. ఆగస్టు 22. ప్రభాతవార్త**

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసేది జర్నలిజమేననని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సా మేల్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని వార్త దినపత్రిక 29వ వార్షికోత్సవ బుక్ లెట్ ను ఆవిష్కరించి నా అనంతరంఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడేది జర్నలిస్టులేనని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేవాళ్లు జర్నలిస్టులేనని అన్నారు. వార్తా దినపత్రిక మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. వార్తా



దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా వార్త యాజమాన్యానికి వార్తా కుటుంబ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డి సీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## సిఎంఆర్ చెక్కులు పంపిణీచేసిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి ఆగస్టు 22 ప్రభాతవార్త.**



తిరుమలగిరి కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ దవాఖానల్లో చికిత్స పొందిన తుంగతుర్తి నియోజకవర్గంలోని 9 మండలాలకు చెందిన 105 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన రూ.42 లక్షల 9 వేల విలువగల చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు శుక్రవారం నాడు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో 9 మండలాల మండలాల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

"ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

**మోతె, ఆగస్టు 22 ప్రభాతవార్త.**

.గ్రామాల అభివృద్ధిలో రహదారుల నిర్మాణం కీలకమని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శుక్రవారం మోతె మండల పరిధిలోని నామవరం-సీతా నాగారం బీటీ రహదారి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. సి.ఆర్.ఆర్ నిధులతో నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం జరగనుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని గుర్తు చేశారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు



మాధవరావు, తహసిల్దార్ వెంకన్న, ఎంపీడీవో ఆంజనేయులు, పి.ఆర్.డి.ఇ హర్ష, ఏఈ రంగారావు, మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పుల్లారావు, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు మైనంపాటి గురువారెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, పులి ఈదయ్య గౌడ్, సామ చిన్న వెంకటరెడ్డి, అరవపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలలో పనుల జాతర

**పెన్ పహాడ్, ఆగస్టు 22 ( ప్రభాత వార్త )**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేదలకు పని కల్పనకే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో శాశ్వత ఆస్తులను పెంచడానికి పనుల జాతర దోహదపడుతుందని పెన్ పహాడ్ ఎంపీడీవో జానయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మహమ్మదాపురం, సింగారెడ్డి పాలెం, దుబ్బ తండ గ్రామాలలో పర్యటించి నూతన పశువుల కొట్టాల నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. గతంలో నిర్మించిన పశువుల కొట్టాలను ఆయన ఘనంగా ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల జాతర మహిళల ఆదాయాన్ని పెంచి వారి ఆర్థిక అభివృద్ధికి బాటాలు వేస్తాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ మరియు మండల పశు వైద్య అధికారి అనంతుల వెంకన్న, ఏపీఓ రవి, ఈసీ మహేష్, సింగిరెడ్డి పాలెం పంచాయతీ కార్యదర్శి అఖిల్, మహమ్మదాపురం పంచాయతీ కార్యదర్శి లావణ్య, రజని ఉపాధి హామీ టి ఏ లు రామ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసయ్య , మేటు గోపి లబ్ధిదారులు చిన్నపంగి సలోమి, సుధాకర్, కొండేటి తిరుపతయ్య, చిలువేరు వెంకటేశ్వర్లు, కర్నాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పనుల జాతర ప్రారంభం

### 78500.వేలరూపాయల వ్యయంతో నిర్మించుకున్న పశువుల పాక ప్రారంభం.

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, ఆగస్టు22, ప్రభాతవార్త**

: గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాదులను మెరుగుపరచడానికి ఉద్దేశించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు, ప్రజలకు ఉపాధి కల్పించడం ద్వారా పల్లెల్లో ప్రగతికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన చివ్వెం ల మండలం కేంద్రంలో పనుల జాతరను, ప్రారంభించారు, ముందుగా జిల్లా కలెక్టర్ 2 వ వార్డు లో వడ్డేపల్లి రాములు అనే లబ్ధిదారు సుమారు, 78500.వేలరూపాయల వ్యయంతో నిర్మించుకున్న పశువుల పాకను, ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారు వడ్డేపల్లి రాములుతో మాట్లాడుతూ పశువులపాక నిర్మించుకునేందుకు ఎంత ఖర్చు అయిందని, ఎన్ని రోజులు పట్టిందని, పశువులు ఎన్ని ఉన్నాయని, పాలు ఎక్కడ అమ్ముతున్నారని, ఎంత ధర వస్తుందని ఒక్కో పశువు ఎన్ని పాలు ఇస్తున్నదని ,తదితర వివరాలను అడిగి, తెలుసుకున్నారు. కాగా తనకు 3 పాడి ఆవులు ఉన్నాయని ,ప్రతిరోజు ఉదయం 6 ,సాయంత్రం 6 లీటర్ల పాలు ఇస్తున్నాయని, 80 రూపాయలకు లీటర్ చొప్పున అమ్ముతున్నామని రాములు కలెక్టర్ కు వివరించారు. కాగా ఈ పశువులపాక నిర్మాణంలో భాగంగా రాములు కుటుంబానికి కూలి కింద 12864 రూపాయలు జమ కాగా, మెటీరియల్ కంపోనెంట్ కింద 65,595 రూపాయలు మంజూరు కావడం జరిగింది, ఎస్ బి ఐ పక్క వీధిలో ఉన్న ఎలుక ప్రమీల అనే లబ్దిదారు నిర్మించుకోనున్న పశువుల పాక పనులకు శంకుస్థాపన చేశారు. పశువుల పాక పనులను తక్షణమే చేపట్టి పూర్తి చేసుకోవాలని సూచించారు. పనులు నాణ్యతగా ఉండాలని అన్నారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చేపట్టనున్న వాన నీటి సంరక్షణ కట్టడం పనులను ప్రారంభించారు. వారంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు



## ప్రజా పాలనలో పనుల జాతర మొదలు

*బొమ్మలరామారం ఆగస్టు 22 ప్రభార్తవార్త*

: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలకే గ్రామాలలో పనులు జాతర మొదలైందని అటు ఇందిరమ్మ ఇల్లులు గ్రామాలు అభివృద్ధి కోసం అభివృద్ధి పనుల జాతర మొదలైందని ఆయన అన్నారు గత ప్రభుత్వాలు మాట ఇచ్చి మోసం చేశాయని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల పెన్నిదని ఆయన అన్నారు. దాంట్లో భాగంగా మండలంలోని మర్యాల గ్రామంలో శుక్రవారం నాడు పనుల జాతర లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ60 శాతము లేబర్ కంపోనేంట్ పనులు చేస్తే వచ్చే 40 శాతము మెటీరియల్ కంపోనేంట్ క్రింద గ్రామములో గ్రామ పంచాయితీ భవనములు, అంగన్వాడి భవనములు , సిసి రోడ్లు మొదలగు పనులతో గ్రామములు అభివృద్ధి చెందుతున్నాయి అని ఎక్కువ మొత్తములో ఉఫాది హామీ కూలీలు పనులకు వచ్చేటట్లు చూడాలని ఆయన కోరారు ఈ పధకము క్రింద కూలీలకే కాకుండా మోలిక సౌకర్యాలు అయిన సి.సి. రోడ్లు గ్రామ పంచాయితీ భవన నిర్మాణములు , అంగన్వాడీ భవన నిర్మాణములు ,వ్యక్తిగత పనులు కూడా చేపట్టుతున్నందున ప్రజలకు ఎంతో



ఉపయోగకరముగా ఉంటున్నాయి అని కొనియాడినారు..

ఖాజీ పేట గ్రామములో నూతన గ్రామ పంచాయితీ భవనము నకు శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమములో స్థానిక సంస్థల అదనం కలెక్టర్ భాస్కరరావు, జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు , అడిషనల్ డి.ఆర్.డి.ఓ జి.సురేశ్, మండల ప్రత్యేక అధికారి జ్యోతి కుమార్ యం. పి డి. ఓ రాజా త్రివిక్రమ్ , తహసీల్దార్ శ్రీనివాస్ , మండల అధికారులు, ఉద్యోగులు, ఉఫాది హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## బీబీనగర్ లో పనుల జాతర

*బీబీనగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేద కూలీ కుటుంబాలకు జీవనోపాధి మెరుగుపరచడానికి 20 25,26 ఆర్థిక సంవత్సరపు ప్రణాళికలు సిద్ధం చేశారు. మండలంలోని 34 గ్రామపంచాయతీ లలో మహిళా శక్తి ఉపాధి హామీ భరోసా కింద 8 రకాల పనులను చేపట్టడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి వై. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పశువుల కొట్టాల నిర్మాణాలు, కోళ్ల షెడ్ల నిర్మాణాలు గొర్రెల షెడ్ల నిర్మాణాలు, ఎరువుల తయారీ నిర్మాణాలు, స్కూల్లో టాయిలెట్ల నిర్మాణాలు, చెక్ డ్యాముల నిర్మాణాలు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులను గుర్తించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో వ్యక్తిగత లబ్ధిదారులను గుర్తించి పనులు చేపట్టనున్నట్లు ఉన్నట్లు తెలిపారు. మండలంలో 165 పనులను గుర్తించి అంచనా వ్యయం రూ.36,65,748 గుర్తించినట్లు తెలిపారు.

## పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



*తుంగతుర్తి. ఆగస్టు 22. ప్రభాతవార్తా*

ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్నారని తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్ అన్నారుశుక్రవారం తుంగతుర్తి మండల పరిధిలోని బండ రామారం, తుంగతుర్తి, గుడి తండాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ 60 సంవత్సరాల ఆంధ్రుల పాలనలో గ్రామాలు అభివృద్ధి కి కుంటుపడిందని అన్నారుతుంగతుర్తి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో 50 వేల మెజార్టీతో తాను గెలుపొందానని ప్రజల రుణం తీర్చుకోవడానికి గాను ఇప్పటికే 1600 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు నియోజకవర్గంలో చేపట్టామని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో గడిచిన 10 సంవత్సరాల కాలంలోఅభివృద్ధి కుంటు బడిపోయిందని అవినీతి రాజ్యమేలిందని ఎమ్మెల్యే అన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సారధ్యంలో పేదలకు సన్న బియ్యం పథకం ఉచిత విద్యుత్తు రుణమాఫీ రైతు భరోసా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



లాంటి పథకాలను అమలు చేసింది అని అన్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క పేద ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ఐదు లక్షల పైగా రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. బండ రామారం గ్రామంలో ఇప్పటికే నాలుగు కోట్ల 7 లక్షల 52 వేల 727 రూపాయలు నిధులు ఖర్చు చేశామని అన్నారు బండ రామారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోయడం జరిగిందని అలాగే శిథిలమైపోయిన గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేసి నేడు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు .అలాగే 20లక్షల రూపాయల వ్యయంతసిసి రోడ్డు లను ప్రారంభం చేయడం జరిగిందని అన్నారు. తుంగతుర్తిలో ఎస్టీవో భవనానికి ప్రారంభోత్సవం, అలాగే గుడి తండాలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గాన్ని రానున్న కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా నిలవాలని అన్నారు.

తాసిల్దార్ దయానంద. ఎంపీడీవో సురేష్ కుమార్. డి ఈ లింగా నాయక్. ఏఈ మహేష్. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్.మాజీ ఎంపీటీసీ ప్రముఖ వ్యాపారవేత్త రేగటి రవి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మడ్డి కృష్ణమూర్తి. ఉప్పునూతల జయచంద్ర రెడ్డి కాంట్రాక్టర్ సంకినేని రవీందర్రావు. తిరుమల పగడా అనురాధ కిషన్ రావు. దాయం ఝాన్సీ రెడ్డి. ఉప్పుల రాంబాబు. కొండరాజు. మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్. దాసరి శ్రీను. ఆకారపు ముత్యలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్స్ అండ్ షనిటరీ నూతన కార్యవర్గం ఎన్నిక

*తుంగతుర్తి. ఆగస్టు 22.ప్రభాతవార్త:*



కేంద్రంలో ఎలక్ట్రికల్స్ అండ్ సానిటరీ నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రచ్చ చంద్రమోళి, ఉపాధ్యక్షులుగా నరాల సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి స్వర్గం మల్లయ్య, కోశాధికారి వరుణ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రచ్చ చంద్రమోళి మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన కార్యవర్గ సభ్యులు గుండగాని రామకృష్ణ, నారాయణదాసు నరసయ్య, గొడుగు యాదగిరి, స్వర్గం కరుణాకర్, గోపగాని వెంకన్న, అంజయ్య లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మార్వాడి మాఫియాను అరికట్టాలి.

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలో మర్వాడి వ్యాపారులు ఇబ్బడి ముబ్బడిగా దుకాణాలను ఏర్పాటు చేసి నాసి రకం వస్తువులు విక్రయిస్తూ స్థానిక వ్యాపారుల పొట్టగొడుతున్నారని సూర్యాపేట పట్టణ సిమెంట్, ఐరన్ హార్డ్వేర్, శానిటరీ, పెయింట్స్, ప్లైవుడ్, శానిటరీ, ఎలక్ట్రికల్ వ్యాపార సంఘాల జెఎసి అధ్యక్షులు ఫిరోజ్, సోమ దయాకర్, వెంపటి నవీన్, భాగ్యశ్రీ వెంకటేశ్వర్లు లు అన్నారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మార్వాడి మాఫియాను అరికట్టాలని కోరుతూ నిర్వహిస్తున్న బందులో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో దుకాణాల బంద్ నిర్వహించి నిరసన వ్యక్తం చేసి పట్టణంలో ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్వాడి వ్యాపారులు పెద్ద ఎత్తున దుకాణాలు ఏర్పాటు చేస్తూ నాసిరకం వస్తువులు విక్రయిస్తున్నారని అన్నారు.వారు తెచ్చే వస్తువులకు టాక్స్ కట్టరని అలాగే వినియోగదారుడికి బిల్లు ఇవ్వరని అన్నారు.మార్వాడి వ్యాపారుల కారణంగా తాము 50 రూపాయలకు తెచ్చిన వస్తువును 50 రూపాయలకు అమలేకపోతున్నామని వారు 30 రూపాయలకు తెచ్చిన వస్తువును 50 రూపాయలకు అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో మా వ్యాపారాలు



నడవక కిరాయిలు కూడా వెళ్లే పరిస్థితి లేదన్నారు.అంతే కాకుండా మార్వాడి దుకాణాల్లో వాళ్లకు చెందిన వారిని వర్కర్లుగా పెట్టుకోవడంతో స్థానిక వర్కర్లు ఉపాధి కోల్పోవడం జరుగుతుందన్నారు.తాము నాణ్యమైన మొదటి రకం వస్తువులను విక్రయిస్తుంటే ప్రజలు నమ్మడం లేదని దీంతో మా వ్యాపారాలు దెబ్బతింటు ఉపాధి కోల్పోయే అవకాశాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘాల జేఏసీ నాయకులు ధర్మారావు,నల్లపాటి శ్రీధర్ శ్రీకాంత్, పూర్ణ, వేంపతి సతీష్,గన్నారపు సురేష్, అశోక్, ప్రశాంత్, సైదులు, శ్రీనివాస్, శ్యామ్,ఉమాశంకర్, వేణు, బ్రహ్మచారీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పటల్ లో ప్రముఖ హీరో, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత,డాక్టర్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్, అ ఖిలభారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు నందకిషోర్ లు మాట్లాడుతూ రక్తదానం శిబిరాలను నిర్వహించి ఎందరో ప్రాణాలు కాపాడిన చిరంజీవి 100 సంవత్సరాలు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. జిల్లా చిరంజీవి యువత సీనియర్ నాయకులు ఎలుగూరి రాంబాబు గౌడ్, బొజ్జ మహేష్,శ్యామ్, నర్సింగ్ కిషోర్, కస్పరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## స్వామి సుప్రియానందజీ మహారాజ్ ఆధ్యాత్మిక ఉపన్యాసం

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:*

శుక్రవారం జిల్లా కేంద్రానికి విచ్చేసి,న రామకృష్ణ సేవా సమితి లో ఆధ్యాత్మికాభిమానులకు దర్శనమిచ్చి, అనంతరం సమితి ఆధ్వర్యంలో చందన విద్యాసంస్థల ప్రాంగణంలో వ్యక్తిత్వ వికాసం అంశంపై విద్యార్థులకు ప్రేరణాత్మక ఆధ్యాత్మిక ఉపన్యాసం అందించారు.విద్యార్థులువిద్యతో పాటు ఆధ్యాత్మికతను అలవరచుకున్నప్పుడే మనిషి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని పొందగలడు. 'మానవ సేవే మాధవ సేవ' అన్న మహోన్నత భావనతో ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడేలా జీవించాలి అని స్వామీజీ అన్నారు నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి నర్సింగ్ వృత్తి కరుణ, సేవ, త్యాగం అనే పవిత్ర విలువల ప్రతీకమని ఆయన గుర్తు చేశారు. రామకృష్ణ పరమహంసుని సర్వమత సమన్వయ సందేశం, శారదాదేవి మాతృస్ఫూర్తి, స్వామి వివేకానంద బోధనల స్ఫూర్తితో నర్సింగ్ విద్యార్థులు రోగులను మాత్రమే కాకుండా సమాజాన్నే నయం చేసే శక్తిగా మారాలని అన్నారు ఇలాంటి ఆధ్యాత్మిక సేవలు నిరంతరం విస్తరించి, రాబోయే తరాలకు శాశ్వత ప్రేరణగా నిలవాలని స్వామీజీ అన్నారు

## ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 22 (ప్రభాతవార్త):

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రాములు నాయక్ అన్నారు. "పనుల జాతర" లో భాగంగా శుక్రవారం ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెపహాడ్, కొరటికల్, ఆత్మకూర్ గ్రామాలలో గ్రామసభలను నిర్వహించి పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామ సభ పనుల జాతరలో ఆయన పాల్గొని మాట్లాడుతూ...ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజలకు ఆర్థిక భద్రతను అందించే ముఖ్య పథకమని అన్నారు. ఈ సందర్భంగా పనుల జాతర కార్యక్రమంలో శుక్రవారం మండలంలో మొత్తం 25 పశువుల పాకాల నిర్మాణం, 5 కోళ్ల షెడ్ల నిర్మాణం ,3 గొర్రెల/మేకల షెడ్ల నిర్మాణం, 10 నాడెప్ కంపోస్ట్ యూనిట్లు, 81 లబ్ధిదారులకు ఇంకుడు గుంతలు మంజూరయ్యాయని, ఇంకుడు గుంతల



పనులను భూమి పూజ నిర్వహించి, ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసిన ఉపాధి హామీ కార్యక్రమంలో విశేషంగా పని చేసిన వికలాంగులను, గ్రామ పంచాయతీ సిబ్బంది, మొక్కలను సంరక్షి ంచిన వ్యక్తులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అతనికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో బోడిగె రమేష్, ఈసీ, టిఏఎస్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేత



ఆత్మకూరు(ఎం), ఆగస్టు 22 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన జిల్లా పార్టీ ఆదేశాల మేరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం మండల ప్రజా సమస్యల పైన ఎమ్మార్వో కి వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, పునాది గాని కాలువ వెంటనే పూర్తి చేయాలని, ఆత్మకూరు మండల కేంద్రంలోని ఏపీజీబీ గ్రామీణ బ్యాంక్ ఐఎఫ్ఎస్సి కోడ్ మారడం వల్ల దాదాపు 200 మంది రైతులు రుణమాఫీ ప్రభుత్వ ఖాతాలోకి వెనక్కి పోవడం జరిగిందన్నారు. ఆ పైసలు రైతుల ఖాతాలోకి వచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని ఆత్మకూరులోని అసంపూర్ణంగా ఉన్న బీటీ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు వచ్చే విధంగా చూడాలని ఆత్మకూరులో 713 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి కబ్జా కి గురి అవుతుంది. కబ్జాకు గురికాకుండా ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొబ్బల ఇంద్రారెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చగిరి, భూత అధ్యక్షులు లోడి వెంకటయ్య, లోడి బద్రి, పరికుప్పల నరసింహా, బిజెపి నాయకులు పరకాల రాంబాబు, డాక్టర్ రాజు, గడ్డం స్వామి, ఎండి అబ్బాస్, ఏ రమేష్, ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడి సాగర్, బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్, లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా నాయకుల అరెస్టు

మాడుగులపల్లి, ఆగస్టు 22(ప్రభాతవార్త)



బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో నిర్వహించే, శాంతియుత రైతు ధర్నాకు వెళ్లకుండా,ముందస్తు అరెస్టులుచేయడం సరైనది కాదని బీజేపీ కిసాన్ మోర్చా మండల నాయకులు బోలగాని ప్రభాకర్ గౌడ్ మాట్లాడారు.వర్షాలు సమృద్ధిగా పడి పంటలు వేసుకున్న రైతులకు తగిన సమయం లో, యూరియాను అందించ కుండా,శాంతియుత వాతావరణం లో ఇర్వహించ నున్న బీజేపీ ధర్నా వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని,రానున్న కాలంలో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ కు, రైతులు తగిన గుణపాఠం చెబుతారని మాట్లాడారు.

## ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):



మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కాడిగళ్ల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయాన్ని అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివగళ్లా ఇస్తారి, మాజీ వార్డ్ సభ్యులు చిన్నగల్ల అశోక్ నాయకులు చిన్నగల్ల శంకర్, శివగల్ల నరేష్, చిన్నగల్ల గణేష్ తదితరులు ఉన్నారు.

## డంపింగ్ యార్డ్ ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 22 (ప్రభాతవార్త)



: జిల్లా కేంద్రంలోని భువనగిరి పురపాలక డంపింగ్ యార్డ్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డులోని వర్మీ కంపోస్టు షెడ్లను, డ్రై రిసోర్స్ సోర్స్ సెంటర్ (డీఆర్‌సిసి)ను, బయోమైనింగ్ యూనిట్, ఫస్ట్ నీశీగిశి, కేంద్రాలపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని పలు రకాల సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం , మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతియుతంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి

బీబీనగర్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని సిఐ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం పీస్ కమిటీ సమావేశాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్, పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఇలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలవకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రమేష్, అమర్ సింగ్ వినాయక మండపాల నిర్వాహకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలను చైతన్య పరుస్తున్న వార్త

బీబీనగర్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):



ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ అన్యాయాలను ప్రశ్నించే పత్రికగా వార్త దినపత్రిక ఎప్పటికప్పుడు తనదైన శైలిలో ముందుకు సాగుతున్నదని ఉమ్మడి జిల్లా స్టోన్స్ క్రషర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మెట్టు మోహన్ రెడ్డి అన్నారు. వార్త ప్రత్యేక సంచికను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య సాధనికి మూలాధారంలో వార్త దినపత్రిక ఒకటని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ ప్రభుత్వ పథకాలతో పాటు ప్రభుత్వ పనితీరును ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకు సాగుతున్నదని అన్నారు. ప్రజల పక్షాన ప్రత్యామ్నాయ శక్తిగా వార్త దినపత్రిక ప్రతిరోజు తనదైన శైలిలో ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్ కోసం వార్తాదినపత్రిక చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.

## మార్వాడి వ్యాపారులకు వ్యతిరేకంగా ర్యాలీ

చిట్యాల, ఆగస్టు 22, (ప్రభాతవార్త

మార్వాడి వ్యాపారులకు వ్యతిరేకంగా స్థానిక వృత్తి వ్యాపారుల సంఘం నాయకులు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. మార్వాడి గో బ్యాక్ అంటూ ఓయూ జెసి ఇచ్చిన పిలుపుమేరకు వ్యాపార సంస్థలను మూసివేసి ర్యాలీ నిర్వహించారు. నాసిరకం వస్తువులను అమ్ముతూ, తక్కువ రేట్ లు అంటూ ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్న వర్తకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఖిల్లా రోప్ వేకు 53 కోట్లు మంజూరుపై హర్షం

నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



భువనగిరి రూరల్ ఆగస్టు 22 (ప్రభాతవార్త):

భువనగిరి ఖిల్లా రోప్ వే పనులు ప్రారంభమైన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో శుక్రవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిల్లా అభివృద్ధి లో భాగంగా యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ రైలు, బీబీనగర్ ఎయిమ్స్, భువనగిరి ఖిల్లా అభివృద్ధి లో భాగంగా కేంద్రం స్వదేశీ దర్శన్ లో భాగంగా ఖిల్లా రోప్ వే ఏర్పాటుకు 53 కోట్లు మంజూరు చేయడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. రోప్ వే పనులు పూర్తి చేయడానికి నాలుగు రెట్లు ఖర్చయినా కేంద్ర ప్రభుత్వమే నిధులు విడుదల చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, చందుపట్ల వెంకటేశ్వరరావు , సుర్వి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, ఆకుతోట రామకృష్ణ, మంగు నరసింహారావు, మండల అధ్యక్షులు చీర్ల సురేష్ రెడ్డి, జనగాం నరసింహాచారి, బండారు లోకేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, యాట వెంకట్, కొల్లోజు సతీష్, కొలిబిలిమ మల్లికార్జున్, తిరుమలేష్, కానుకుంట్ల రమేష్, తాడూరి బాల శంకర్, నాగరాజు, వాస నర్సింగ్, అజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట



## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**బీబీనగర్, ఆగస్టు 22 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేసిందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ లో మధ్యాహ్నం భోజన నాణ్యత పరిశీలించారు, మెనూ ప్రకారం వండిన ఆహారాన్ని పరిశీలించి విద్యార్థులకి వడ్డించారు.రోజు మీకు అందించే ఆహారం లో ఎలా ఉందని రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు.స్కూల్ లో విద్యార్థులు సంఖ్య ఎంత ఉందని, ఎంత మంది టీచర్స్ ఉన్నారని, అందరూ వస్తున్నారా అని ఆరా తీశారు. ఇంత మంది టీచర్స్ ఉన్న స్కూల్ లో విద్యార్థుల సంఖ్య తక్కువ గా ఉందని విద్యార్థుల సంఖ్య బాగా పెరిగేలా చూడాలన్నారు.గ్రామస్థులతో మీటింగ్ పెట్టి తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలని ప్రభుత్వ బడిలో చేర్పించేలా వాళ్ళకి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం ఉందని, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని, మంచి ఆహారం పెడుతున్నాం అని గ్రామాలలో తెలియపరచాలన్నారు.గత సంవత్సరం లో 10 వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాం అని అన్నారు.స్కూల్ లో అవినాష్ అనే విద్యార్థి తో కలెక్టర్ మాట్లాడారు, విద్యార్థి ని 12 వ గుణింతం తప్పు లేకుండా చెప్పడంతో కలెక్టర్ విద్యార్థిని అభినందించారు.అనంతరం కొండమడుగు గ్రామంలో పల్లె దవాఖాన ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు ఎందుకు ఆసుపత్రికి వచ్చారని, ఆసుపత్రి సిబ్బంది ఎలా చూసారని, ఏమైనా ఇబ్బంది కలిగించారా ఆసుపత్రి సిబ్బందిని అని వచ్చిన పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రి లోఎంత మంది సిబ్బంది విధులకు హాజరయ్యారని అని రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రి పరిధిలో గత నెలలో జరిగిన ఎన్ని డెలివరీ లు జరిగాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఎన్ని నార్మల్ డెలివరీ లు జరిగాయో, ప్రైవేట్ లో ఎన్ని జరిగాయని అని తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఇటీవల డెలివరీ అయినా మహేశ్వరి అనే బాలింత తో మాట్లాడారు. పుట్టిన పాపా , మీ ఆరోగ్యం ఎలా ఉంది అడిగారు.ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ లు ఎలా చూసార ని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని , ఎవరు కూడా ప్రైవేట్ ఆసుపత్రి లకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దు అని అన్నారు.ఆసుపత్రి లో ఓవర్ హెడ్ ట్యాంక్ కి మిషన్ భగీరథ నీటీ సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రావణ మాసం చివరి శుక్రవారం స్వామి అమ్మవారులకు ఉంజల్ సేవ...

యాదగిరిగుట్ట ఆగస్టు 22 ప్రభాతవార్త



యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో శుక్రవారం ఆండాళ్ అమ్మవారికి ఆలయ అర్చకులు నేత్రపర్వంగా నిర్వహించారు.ప్రధానాలయ వెలుపలి ప్రాకారంలో గల అద్దాల మండపంలో లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య ఊంజల్ సేవను ఘనంగా కనుల పండువగా జరిపారు. ప్రత్యేకంగా పూలతో అమ్మవారిని అందంగా అలంకరించి మన్యుసూక్త పారాయణాల మధ్య ఊంజల్ సేవ అనంతరం అద్దాలమండపంలోని బంగారు ఊయల్లో అమ్మవారినిఅధిష్టింపజేసి వివిధ రకాల పాటలతో శయనింపజేశారు.లక్ష్మీ సమేత నారసింహుడిని ఆలయ మాడవీధుల్లో ప్రధానాలయంలోఊరేగిన స్వామి అమ్మవారలను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తరించుకున్నారు ఆలయంలో నిత్యపూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపుసేవతో ముగిశాయి.భక్తులు జరిపించిన పలు రకాల పూజలు,నిత్య కైంకర్యాల ద్వారా శుక్రవారం ఆలయానికి వివిధ విభాగాల ద్వారా రూ. 28,78, 887,00 నిత్య ఆదాయం వొచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు...



## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

పెద్దవూర, ఆగస్టు 22 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద గూడెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపన"కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలను సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ప్రజల సమస్యల పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పబ్బు గిరి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పథకాలు విజయవంతం



## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**మునగాల ఆగస్టు 22 ప్రభాతవార్త**

ప్రజల భాగస్వామ్యంతో నే ప్రభుత్వ పథకాలు విజయవంతం అవుతాయనికోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎన్ ఆర్ జి ఎస్ నిధులనుండి మండల వ్యాప్తంగా 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల ను పనుల జాతర కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుంచి మండల వ్యాప్తంగా చేపట్టనున్న వివిధ రకాల అభివృద్ధి పనులను ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో తమ చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా అంటువ్యాధులు దూరం చేసి సీజనల్ వ్యాధులు దరిచేరకుండా గ్రామీణ పల్లెలు ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, డిఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి, తహసిల్దార్ చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారి శిరీష, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లపాటి. శ్రీనివాస్ ,ఎల్క నరేందర్ రెడ్డి ,ఏవో బి.రాజు, ఏపీఎం కరుణాకర్, ఏపీవో శైలజ, ఆర్ఐ రామారావు, డాక్టర్ రవీందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## అడిషనల్ ఎస్పీ జీ. రమేష్




నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 22 : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు యువత అప్రమత్తంగా ఉండాలని నల్లగొండ అడిషనల్ ఎస్పి జి.రమేష్ సూచించారు. శుక్రవారం పట్టణంలోనిఎన్జీ కళాశాలలో ఎన్ ఎస్ఎస్ యూనిట్స్, ఎన్ సిసి, పీస్ ఫోరమ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ని ర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సైబర్ నేరాలలో మొబైల్ సైబర్ నేరాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. మొబైల్ సైబర్ నేరాలలో మాల్ వేర్, అవాంఛిత ,యాడ్ నేరాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. సైబర్ క్రైమ్ డీఎస్పీ టి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయని అన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి మాట్లాడుతూ పెరిగిన టెక్నాలజీతో మోసం చేస్తూ ఆన్ లైన్ సైబర్ నేరాలతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని అన్నారు. సైబర్ నేరాలలో తెలంగాణ 10వ స్థానంలో ఉందని అన్నారు. కార్యక్రమంలో పీస్ ఫోరం ట్రస్ట్ ఫౌండర్ హెచ్ దయానంద, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, పీస్ ఫోరం సభ్యులు అశోక్ వర్ధన్, యన్ సి సి కేర్ టేకర్ సి ఎచ్. సుధాకర్, ఎన్ఎస్ఎస్ పీఓలు నర్సింగ్ కోటయ్య, ఎం. వెంకటరెడ్డి, డాక్టర్ ఏ. మల్లేశం డాక్టర్, బొజ్జ అనిల్ కుమార్, కే. శివరాణి, ఎం. సావిత్రి, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, ఎన్సిసి కాడేట్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణపతి మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 22 (ప్రభాతవార్త):**



గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని సిఐ హనుమంతు సూచించారు. శుక్రవారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గణేష్ మండపాలు నిర్వాహకులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుల మండపాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు, ముందస్తు సమాచారం పోలీసు స్టేషన్ లో ఇవ్వాలని, అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ నందు అప్లై చేసుకోవాలి అని అన్నారు. గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలనీ, విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదేనని వివరించారు. విద్యా సంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలనీ, మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం అన్నారు . ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం అని, మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర కార్యక్రమలు ఏర్పాటు చేసేటప్పుడు పోలీసు వారికి ముందుగానే తెలియపరచాలనీ,తద్వారా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండ చర్యలు తీసుకొనుటకు వీలుగా ఉంటుందన్నారు.

## డాక్టరేట్ అందుకున్న ప్రభాదేవి

**తిరుమలగిరి ఆగష్టు 22 (ప్రభాతవార్త).**




తిరుమలగిరి మండల కేంద్రంలోని తాటిపాముల గ్రామానికి చెందిన చెరుకు సోమయ్య పెద్ద కుమార్తె ప్రభాదేవి చెరుకు ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవం పురస్కరించుకొని గవర్నర్ ఆఫ్ తెలంగాణ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్. కుమార్ మొలగారం చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. డాక్టర్ వి బి నరసింహా పర్యవేక్షణలో ఐడెంటిటీ అండ్ యాక్సెస్ మేనేజ్మెంట్ ఇన్ పబ్లిక్ క్లౌడ్ ఫ్రేమ్ వర్క్స్ అనే అంశంపై డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా పరిశోధనకు సహకారం అందించిన డిపార్ట్మెంట్ హెడ్,బి ఓ ఎస్ మరియు డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇన్ఫర్మాటిక్స్, గురువులకు, తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు, తోటి స్కాలర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, డాక్టర్. ప్రభాదేవి చెరుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లోఆటో కార్మికులకు అన్యాయం

**సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 22, (ప్రభాతవార్త):**

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని బి ఆర్.టి.యూ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం బి ఆర్ టి యు ఆటో యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో కార్మికులకు జీవనోపాధి కరువైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల కొరకు సంవత్సరానికి 12000 ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు.మీ సమస్యల పరిష్కార కొరకు బిఆర్ఎస్ పార్టీ పని చేస్తుందన్నారు. ఆటో కార్మికుల ఐక్యంగా ఉంటూ తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. బి.ఆర్ .టి. యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్రి సైదులు, అహ్మద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆటో కార్మికులకు ఐదు లక్షలు ప్రమాద బీమా ఇచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ బీమాను రెన్యూవల్ చేయడం లేదన్నారు. ఆటో కార్మికుల డిమాండ్ ఐదు లక్షల ప్రమాద బీమా ,ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్లకు 20 లక్షల ఎక్స్గ్రేషియా ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆటో కార్మిక సమస్య పరిష్కార కొరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే



బహిరంగ సభకు పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు, కార్మికులు ప్రభుత్వానికి మన సమస్యలు తెలిసే విధంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మన సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తాన ని తెలిపారు అన్నారు.. ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు గుండె వెంకన్న జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాళ్ళ లింగయ్య పట్టణ అధ్యక్షులు సిహెచ్ ఖుషి వెంకన్న పట్టణ ఉపా అధ్యక్షులు పి శ్రీనివాస్పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి అహ్మద్పట్టణ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## స్వచ్ఛందంగా షాపులు బంద్

**మద్దిరాల /ఆగస్టు 22:(ప్రభాత వార్త**



ఓయు జెఏసి పిలుపు మేరకు మండల కేంద్రంలో మార్వాడి ఆటో తెలంగాణ బచావో అనే నినాదంతో మార్వాడీలను అడ్డుకోవడానికి మండల కేంద్రంలోని అన్ని రకాల షాప్స్ వ్యాపారస్తులు స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చిత్తలూరు యాదగిరి,కట్లకోజు నాగరాజు వగలగాని మహేష్, గోల్డ్ సతీష్, దండపెల్లి ఉమేష్ మల్లారపు కృష్ణ, కాశయ్య వెంకటరమణ అరవింద్,రమేష్ యాకన్నా తదితరులు పాల్గొన్నారు

## ఆటోమేటిక్ పాడీ క్లీనర్ల ద్వారా రైతులకు చాలా ఉపయోగం ఉంటుంది

**సూర్యాపేట, ఆగస్టు22, (ప్రభాతవార్త):**



వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పాడి క్లీనర్ లను ఆధునాతన ఆటోమేటిక్ పాడి క్లీనర్లుగా మార్చేందుకు ప్రకాష్ ఆగ్రో టూల్ కంపెనీ వారు ఇచ్చిన డెమో కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఉన్న ఇబ్బందులను గమనించి ప్రభుత్వం పాత పాడి క్లీనర్లను ఆధునాతన పాడి క్లీనర్లుగా మార్చటం జరుగుతుందని, అలాగే 17 తేమ శాతం తెచ్చేందుకు ఒకే సారి 30 క్వింటాల ధాన్యం ఆరబెట్టే డ్రైయర్స్ ల గురించి అడిగి,తెలుసుకున్నారు.అదేవిధంగా ఆటోమేటిక్ పాడి క్లీనర్ లను పరిశీలించారు.అంతకుముందు చివ్వేంల ఎస్ టి బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెను ప్రకారం మధ్యాహ్న భోజనము అమలు చేయాలని, వంట గది ని పరిశీలించి వంట సామాగ్రి లో నాణ్యత పాటించాలని సూచించారు. తదుపరి ఎం ఎల్ ఎస్ పాయింట్ సందర్శించి రేషన్ షాప్ లకి సెప్టెంబర్ కోటాకి సంబందించిన బియ్యం ను త్వరగా పంపాలని ఇంచార్జిని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జిల్లా మార్కెటింగ్ అధికారి సంతోష్ కుమార్,తహసీల్దార్ ప్రకాష్ రావు, ఆర్ ఐ శ్రావణి, ప్రధాన ఉపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయాల్లో ప్రజలు డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలి

**సూర్యాపేట, ఆగస్ట్ 22, (ప్రభాతవార్త):**

జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ పోలీసు అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహా మాట్లాడుతూ.నేరాలు జరగకుండా సాంకేతికత సద్వినియోగం చేసుకుని ప్రజల భాగస్వామ్యంతో పటిష్ఠంగా పని చేయాలని, సమిష్టిగా పని చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా నిరోధంలో క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలని, ప్రతి అంశాన్ని రికార్డ్స్ లో నమోదు చేయాలని పోలీసు అధికారును ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ఆదేశించారు.ఈ సమీక్ష లో భాగంగా కేసుల దర్యాప్తు, కోర్టు పెడింగ్ కేసులు, దర్యాప్తు పెండింగ్ కేసులు, వాహనాల తనిఖీలు, పోలీస్ ఎన్ఫోర్స్మెంట్, డిస్ట్రిక్ట్ నైట్ అలర్టింగ్ అధికారి విధులు, హైవే పెట్రోలింగ్, కార్డన్ అండ్ సెర్చ్, దొంగతనాల కేసుల్లో నగదు స్వాధీనం మొదలగు అంశాలను సమీక్షి ంచారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజువల్ పోలీసింగ్ నిర్వహించాలని, పెట్రోలింగ్, బీట్స్ సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించాలని ఆదేశించారు.

## రసాయన ఎరువులకు ధీటుగా నానో యూరియా తో ప్రయోజనాలు.

నానో యూరియా తో పర్యవరణ పరిరక్షణ .జిల్లా వ్యవసాయ అధికారి, శ్రీధర్.

**సూర్యాపేట, ఆగస్టు 22, (ప్రభాతవార్త):**

నానో యూరియా తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని నానో యూరియా పై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట మండలం బాలెంల గ్రామంలో రైతు బీరేల్లి రామచంద్ర రెడ్డి వ్యవసాయ క్షేత్రం లో నానో యూరియా, నానో మందు ను డ్రోన్ ద్వారా పిచికారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నానో యూరియా వాడకం వల్ల దిగుబడిలో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని, అత్యంత ప్రయోజనకారిగా ఉన్న నానో యూరియాను రైతులు వాడే విధంగా చూడాలన్నారు.నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువని,!!దీనిని వాడడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని , పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందన్నారు !!సాంప్రదాయ యూరియా వాడటం వల్ల పర్యవరణ కాలుష్యం,భూగర్భ జల వనరులకు ఇబ్బంది కలగడమే కాకుండా , నేలకు కూడా చాలా నష్టం కలుగుతుందన్నారు .సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల,ఇది మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు అధిక దిగుబడి తో పాటు, మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను పండించడానికి నానో యూరియా సహాయపడుతుందన్నారు. నానో యూరియా ద్రవ రూపంలో ఉండటం వల్ల, రవాణా, నిల్వ చేయడం సులభతరమన్నారు క్షేత్ర స్థాయిలో రైతుల తో సమావేశం ఏర్పరచి, నానో యూరియా వాడకం పైన విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు .పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని,పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతేనని అధికారులు రైతులకు వివరించాలన్నారు .పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు ధీటుగా నానో ఎరువులు పనిచేస్తాయన్నారు.సంప్రదాయ యూరియా నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలై పర్యావరణానికి హాని చేస్తుందని,రసాయన యూరియా అధికంగా వాడకం వల్ల పొటాష్, పాస్పరస్ లభ్యతను తగ్గిస్తుందని, నానో యూరియా స్ప్రే చేయడం తో పాటు పురుగు మందులు కూడా కలిపి పిచికారీ చేసుకోవచ్చని, తద్వారా ఖర్చు తగ్గుతుందని,నత్రజనిని వేగంగా విడుదల చేసే సంప్రదాయ యూరియా కంటే,నానో యూరియా వాడితే మంచిది అని తెలిపారు.

సారవంతమైన నేలను కాపాడుకోడానికి నానో ఎరువుల వాడకం మంచిదని,నానో సాంకేతికపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్,ఏఈవో సుష్మా,డ్రోన్ ఆపరేటర్ మధుసూదన్,రైతులు బీరేల్లి రామచంద్ర రెడ్డి, పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్ ఆరాల సైదులు,వీరసోములు,గౌనీ లక్ష్మయ్య ,బోర్రాజు అవిలయ్య , ఉప్పల లక్ష్మయ్య,సందీప్ పాల్గొన్నారు.



## రోడ్లమీద వదిలేసిన పశువులను గోశాలకు

**పట్టణంలో పశువులను వదిలేస్తే కఠిన చర్యలు తప్పవు**

**భువనగిరి రూరల్ ఆగష్టు 22 (ప్రభాతవార్త):**

భువనగిరి పట్టణ కేంద్రంలో పశువుల పెంపకదారులు రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ రామలింగం హెచ్చరించారు. శుక్రవారం ము న్సిపల్ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన కమిషనర్ పట్టణ కేంద్రంలో రోడ్లపై సంచరిస్తున్న పశువులను గుర్తించి వాటి సంరక్షణ నిమిత్తం గోశాల కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల పెంపకదారులు రోడ్లమీద వదిలేయడంతో పలు రకాల ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అటున కేంద్రంలోని పశువులను గోశాలకు తరలించామని అట్టి పశువుల యజమానులు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి పదిహేను వందల చొప్పున పెనాల్టీ చెల్లించాలని, పశువులను రోడ్ల మీదికి వదిలేయమని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని తెలిపారు. తమ పశువులను తమ సంరక్షణలో ఉంచుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రావణ మాసం చివరి శుక్రవారం స్వామి అమ్మవారులకు ఉంజల్ సేవ

**యాదగిరిగుట్ట ,ఆగస్టు 22, ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శుక్రవారం ఆండాళ్ అమ్మవారికి ఆలయ అర్చకులు నేత్రపర్వంగా నిర్వహించారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకారంలో గల అద్దా లమండపంలో లక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వేదమంత్రోచ్చారణలు,మంగళవాయిద్యాల మధ్య ఊంజల్ సేవను ఘనంగా కనుల పండువగా జరిపారు. ప్రత్యేకంగా పూలతో అమ్మవారిని అందంగా అలంకరించి మన్యుసూక్త పారాయణాల మధ్య ఊంజల్ సేవ అనంతరం అద్దాల మండపంలోని బంగారు ఊయల్లో అమ్మవారిని అధిష్టింపజేసి వివిధ రకాల పాటలతోశయనింపజేశారు. లక్ష్మీసమేతనారసిం





హుడిని ఆలయ మాడవీధు ల్లో ప్రధానాలయంలో ఊరేగిన స్వామి అమ్మవారలను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తరించుకున్నారు. ఆలయంలో నిత్యపూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపు సేవతో ముగిశాయి. భక్తులు జరిపించిన పలు రకాలపూజలు,నిత్య కైంకర్యాల ద్వారా శుక్రవారం ఆలయానికి వివిధ విభాగాల ద్వారా రూ. 28,78, 887,00 నిత్య ఆదాయం వొచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# సోమవారం గ్రామంలో మొదటి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ప్రభుత్వ విప్

## దంపతులకు పట్టుబట్టలు పెట్టి, పొట్టేలు బహుకరించిన బీర్ల ఐలయ్య

**రాజాపేట ఆగస్టు 22 ప్రభాతవార్త:**

రాజపేట మండలం సోమారం గ్రామంలో వల్లపు సుశీలమ్మ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమ సంధర్భంగా సోమారం గ్రామంలో మొదటి గృహప్రవేశం అయినందుకు సుశీలమ్మ కుటుంబ సభ్యులకు పట్టు బట్టలు పెట్టి, యాట పొట్టేలును బీర్ల అయిలయ్య బహుమతి గా అందజేశారు. గ్రామంలో పండుగ వాతావరణం లో గృహప్రవేశ కార్యక్రమం జరిగింది.



ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది అని లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసుకోవాలని రావలసిన బిల్లులలో ఎలాంటి జాప్యం ఉండాలని చెప్పారు. కుటుంబ సభ్యులతో కలిసి తేనీటి విందు అల్పాహారంలో పాల్గొన్న బీర్ల ఐలయ్య కు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి నిర్మల,హౌసింగ్ ఏఈ కోటయ్య, తహసిల్దార్ ఇందిరాకర్ అనిత, ఎంపీడీవో నాగవేణి, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు మీడియా కన్వీనర్ ఇంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సత్కరించారు.

# గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి. గుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు

**యాదగిరిగుట్ట ఆగస్టు 22 ప్రభాతవార్త:**

వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగాకుండా శాంతి యుత వాతావరణంలో జరుపుకొని ఆదర్శంగా ఉండాలని మండల రెవెన్యూ, పోలీసు,ట్రాఫిక్, విద్యుత్తు, వైద్య, మునిసిపల్, అధికారులు యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన శాంతి సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వినాయకచతుర్థి ఉత్సవాలు జరుపుకోవాలని సంబంధిత అధికారులకు కీలక సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి గణేష్ మండపాలు నిర్వహించే యూత్ అధ్యక్షులతో శాంతి కమిటీ సభ్యులు,ముస్లిం మతస్థులు, మండపాల నిర్వాహకులు అభిప్రాయాలను వెల్లడించారు. శాంతి యుత వాతావరణంలో,భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా పట్టణ సీఐ భాస్కర్ మాట్లాడుతూ రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం ఈసారి కూడా అదే స్ఫూర్తిని తో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని,పట్టణంలో గతేడాది తరహాలోనే ఈసారి వినాయక నిమజ్జనం, భద్రతాపరమైన చర్యలకు అధిక



ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను అమర్చుకోవాలని ఎస్సీ ట్రాన్స్కో అధికారులకు తెలిపారు.వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియ అయిపోయే వరకు అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం,తాగునీరు, బారికేడింగ్,ట్రాఫిక్ క్రమబద్దీ కరణ, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే తొలగించాలని ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు.ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. భారీ శబ్దాల వల్ల, హాస్పటల్లో ఉన్న పేషెంట్లు, చిన్నారులు, వృద్దులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్ బాక్షులు నిషేదించడం జరిగిందని నిమజ్జ నానికి అవసరమైన రూట్ మ్యాప్ లను తయారు చేస్తామని మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలనీ మండపాల వద్ద రాత్రి సమయంలో నిర్వాహకుల లో ఒకరు బస చేయాలని సూచించారు. నిమజ్జనం చేసే విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో తరలించే వాహన డ్రైవర్ల నైపుణ్యం ఉండాలని ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, మండపాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా నిర్వాహకులు సీ.సీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం మంచిదని వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని సమస్యలను వెంటనే పరిష్కరించడానికి పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ గణేష్ నాయక్ ,ఎం పి డి ఓ నవీన్ కుమార్,ట మున్సిపల్ కమీషనర్ లింగస్వామి, యాదాద్రి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృష్ణ, స్థానికులు,గణేష్ మండపం ఆర్గనైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులతో అవగాహన సమావేశం

**ఆలేరు ఆగస్టు 22 ప్రభాతవార్త:**

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గణేష్ మండప నిర్వాకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. వారికి నవరాత్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి యాదాద్రి జిల్లా ఏ సి పి శ్రీనివాస్ నాయుడు, అవగాహన కల్పించరూ. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ప్రతి మండపానికి జియో టాక్ ఏర్పాటు చేస్తామని, నాలుగు మండపాలు కలిపి క్రస్టర్ గా ఏర్పాటు అధికారులు పర్యవేక్షిస్తారని, మండపం నిర్వాకులుకచ్చితంగా పోలీసు వారి పర్మిషన్ ఎలక్ట్రిసిటీ వారి పర్మిషన్ తీసుకోవాలని డీజే లకు అనుమతి లేదనితెలిపారు. నిమజ్జనం సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించడం జరిగింది మండలం లోని నిర్వాకులు అందరూ పోలీస్ వారి సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ హెచ్ ఓ యాలాద్రి, ఎస్ ఐ వినయ్, హెడ్ కానిస్టేబలు సత్యనారాయణ, మహేష్, ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్, తహసీల్దార్ వి. ఆంజనేయులు,కమిషనర్ శ్రీనివాస్,ఏ ఈ వెంకటేష్, సిబ్బంది యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన ఇసుక 25న వేలం

**రాజపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

రాజపేట మండలం రఘునాథపురం గ్రామ రెవెన్యూ పరిధిలో కదిరే రవీందర్ రెడ్డికి చెందిన సర్వేనెంబర్ 210లో అక్రమంగా డంపు చేసిన ఇసుక ఈనెల 25వ, తేదీన వేలం వేయనున్నట్లు తహసిల్దార్ ఇంద్రకర్ అనిత తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రత్యేకంగా ఉత్తర్వులను జారీ చేసి రఘునాథపురం గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేశారు. సుమారు 25 ట్రాక్టర్ల కు సమానమైన ఇసుక డంపు ఎస్సై అనిల్ కుమార్ పోలీసు సిబ్బంది ద్వారా గుర్తించి సీజ్ చేసినట్లు చెప్పారు. ఈనెల 25వ, తేదీన సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో 11:30 గంటలకు అట్టి ఇసుక వేలంపాట జరుగుతుందన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు ముందుగానే 10వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు. అధికంగా వేలంపాట పాడి దక్కించుకున్న వారు వెంటనే పూర్తి డబ్బులు చెల్లించాలని తహసిల్దార్ తెలిపారు.

# రాజపేట జిహెచ్ఎం గా తడ్క రాజు బాధ్యతల స్వీకరణ

**రాజాపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన రాజపేట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా తడ్క రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంఈఓ చందా రమేష్ సమక్షంలో జిహెచ్ఎం రవీందర్ రెడ్డి నుండి తడ్క రాజు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి అభిషేక లడ్డూ ప్రసాదం పులిహోర ను అందజేశారు చేనేత శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రాజాపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, నమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పశువుల, గొర్రెల షేడ్లను త్వరగా నిర్మించాలి

## ఎం పి డి ఓ ఇందిర

**మోటకొండూర్ ఆగస్టు 22 ప్రభాతవార్త:**



కే:ద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాత్మ గాంది జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకంలో నిర్మిస్తున్న పశువుల, గోర్రెల షెడ్లు త్వరగా నిర్మాణం చేపట్టాలని ఎం పి డి ఓ ఇందిర అన్నారు. ఆమే శుక్రవారం ఉపాదీ హామీ పథకం పనుల జాతరలో బాగంగా మోటకొండూర్ మండల కేంద్రంలో పనుల జాతర లో పాల్గొని పశువుల కొట్టాలకు ముగ్గులు పోసి మాట్లాడారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజలకు ఆర్థిక భద్రతను అందించే ముఖ్య పథకమని అన్నారు. ఉపాధి హామీ పథకంలో బాగంగా నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసాఖీ క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు అనగా పశువుల కొట్టం, కోళ్ళ షెడ్, గొర్రెల షెడ్, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల తయారీ, అజోలా పిట్ నిర్మాణం, “జలనిధి“ క్రింద వాన నీటి సంరక్షణభూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులు మంజూరు చేస్తు న్నట్లు తెలిపారు దరఖాస్తు చేసుకుని అవకాశాన్ని రైతులు, ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో భాగంగా రైతులకు,లబ్ది దారులకు మంజూరు ఉత్తర్వులను గ్రామ సభలలోఅందజేశారు.ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కూలీలను, దివ్యాంగు లను మరియు పారిశుధ్య కార్మికు లను, హరిత సంరక్షకులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం పీ ఓ చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు గ్రామసభలో పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పథకాలు విజయవంతం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



మునగాల, ఆగస్టు 22, ప్రభాతవార్త: ప్రజల భాగస్వామ్యంతో నే ప్రభుత్వ పథకాలు విజయవంతం అవుతాయని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎన్ ఆర్ జి ఎస్ నిధులనుండి మండల వ్యాప్తంగా 80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల ను పనుల జాతర కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భం గా పాఠశాల ఆవరణలో ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుంచి మండల వ్యాప్తంగా చేపట్టనున్న వివిధ రకాల అభివృద్ధి పనులను ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో తమ చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇవ్వాలని తద్వారా అంటువ్యాధులు దూరం చేసి సీజనల్ వ్యాధులు దరిచేరకుండా గ్రామీణ పల్లెలు ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి, తహసిల్దార్ చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారి శిరీష, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లపాటి. శ్రీనివాస్, ఎల్క నరేందర్ రెడ్డి, ఏవో బి.రాజు, ఏపిఎం కరుణాకర్, ఏపీవో శైలజ, ఆర్ఐ రామారావు, డాక్టర్ రవీందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి

-అమలు కానీ హామీలతో ప్రజల్ని నట్టేటా ముంచారు
-ఎరువుల కొరతకు, రైతుల కష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం
-టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి



అనంతగిరి ఆగస్టు 22 ప్రభాత వార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువుల సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, తీవ్ర దుర్వినియోగం చేయడం వల్ల రైతులు ఇబ్బందుల్లో పడ్డారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల గోపాల్, ప్రధాన కార్యదర్శి గుగు లోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని, రైతు భరోసా, రుణమాఫీ హామీలతో పాటు ఇప్పుడు ఎరువులకు కూడా తీవ్రమైన కరవు ఏర్పడింది అని వారు ఆరోపించారు. వ్యవసాయం కోసం అప్పులు తెచ్చినా, కనీసం ఒక ఎరువుల బస్తా కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల లోటు ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో కేవలం రూ. 266కు దొరకాల్సిన యూరియా బస్తా ధర ఇప్పుడు రూ. 425కి పెరిగిందని, ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని అన్నారు. ప్రజలను మోసం చేస్తూ బీఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెకు లేదని విమర్శించారు. అధికారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ హయాంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. 6 గ్యారెంటీల పేరుతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు లబ్ధిదారులకు ఇస్తామన్న తులం బంగారం ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు రైతు బంధు ఎకరాకు రూ. 15వేలు ఇస్తామని చెప్పి రైతులను నట్టేట ముంచిందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసింది. ఉపాధి కల్పన కోసం సబ్సిడీపై రుణాలు ఇప్పిస్తామని దరఖాస్తులు స్వీకరించి పథకాన్ని పక్కనబెట్టిందన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలతో స్వయంగా ఉపాధి కల్పించుకుందామని ఆశించిన యువత ఒక్కసారిగా నైరాశ్యానికి గురైంది. ప్రభుత్వ మోసపూరిత నిర్ణయం తో స్వయం ఉపాధిపై లక్షల మంది యువత పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు అప్జల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు భోసు, నాయకులు పందిరి వీరయ్య, ఏడుకొండలు, కాకాని వెంకటేశ్వర్లు, దొంగరి నాగేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ ఎస్డి కమల్, యాకుబ్, కంటూ శ్రీకాంత్, ప్రవీణ్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కే ఎల్ ఎన్ జన్మదిన సందర్భంగా అన్నదానం

కోదాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన చెందిన న్యాయవాది, సీనియర్ పొలిటీషియన్, సంఘ సేవకుడు కేఎల్ఎన్ ప్రసాద్ జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక శనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో కేఎల్ఎం యువసేన మిత్రమండలి ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యువసేన, మిత్ర మండల ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ యువసేన సభ్యులు పుట్టా వెంకటేష్, ఎరగని నాగ శేషు, బాలె బోయిన శ్రీనివాస్, తంగళ్లపల్లి లక్ష్మణ్ ,షేక్ జానీ పాషా, పొడుగాటి శివ, కావేటి రవి, మనోజ్, మోలానా , శేషు. తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

నడిగూడెం, ఆగస్టు 22, ప్రభాతవార్త: మండలం లోని సిరిపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంపటి అప్పారావు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. 1995 కంటే ముందు గ్రామ సర్పంచ్ గా పనిచేశారు. సిపిఎం పార్టీ తరఫున మొదటిసారిగా పోటీ చేసి గెలుపొందారు. రెండు పర్యాయాలు ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నిక య్యారు. గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఆయన మృతి పట్ల సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కొర్లు శ్రీనివాస్, మల్లెల వెంకన్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ తదితరులు సంతాపం తెలిపి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు.

# మండలంలో పనుల జాతర ప్రారంభం

నడిగూడెం, ఆగస్టు 22, ప్రభాతవార్త:



నడిగూడెం మండల వ్యాప్తంగా పనుల జాతర 2025 ను ఘనంగా ప్రారంభించారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంత వద్ద పనుల జాతర లో భాగంగా రీఛార్జ్ మోటార్ ను ఎంపీడీవో మల్సూర్ నాయక్ ప్రారంభించారు. అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవి నాయక్, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, సీఓ లు విజయ్, కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

నడిగూడెం, ఆగస్టు 22, ప్రభాతవార్త:



మండలంలోని తెల్లబెల్లి గ్రామానికి చెందిన బడేటి యమున మృతి చెందడంతో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి సంతాపం ప్రకటించారు. యమున పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తక్షణమే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

కోదాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త:



తక్షణమే ఆపరేషన్ కగార్ను నిలిపివేసి జీవించే హక్కును పరిరక్షించాలని పిడిఎం రాష్ట్ర నాయకులు మొగిలిచర్ల అంజయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెస్ కళాశాలలో బూటకపు ఎన్కౌంటర్లకు నిరసనగా 24న వరంగల్లో జరగనున్న సభను విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు జీవించే హక్కును కూడా కేంద్ర ప్రభుత్వం హరిస్తుందని విమర్శించారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనలను విస్మరిస్తుందన్నారు. ఆదివాసీల సాంస్కృతిక జీవన వ్యవస్థ ధ్వంసం చేస్తుందన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు, ఎం ఎస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, న్యూడెమోక్రసీ నాయకులు ఒక్కంతుల నరసింహారావు, ఉదయగిరి, సిపిఎం నాయకులు ముత్యాలు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నయీమ్, జిల్లాప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్, పందిరి ఫౌండేషన్ బాధ్యులు ఎస్ఎస్ రావు, రామారావు, కర్ల సుందర్ బాబు, కాసాని గురు లింగం తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెం తహసిల్దారుగా రామకృష్ణారెడ్డి

నడిగూడెం, ఆగస్టు 22, ప్రభాతవార్త: నడిగూడెం తహసిల్దారుగా బి. రామకృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టరేట్లో తాసిల్దారుగా పనిచేస్తూ బదిలీపై నడిగూడెం వచ్చారు. ఇక్కడ తాసిల్దారుగా పనిచేస్తున్న సరిత మునగాల కు బదిలీ అయ్యారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న వార్త

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, ఆగస్టు 22 ప్రభాతవార్త:



ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా కొనసాగుతూ 29 సంవత్సరాలుగా అనేక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర అభివృద్ధికి "వార్త" జాతీయ దినపత్రిక దోహద పడిందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కొనియాడారు. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో "వార్త" దినపత్రిక 29వ, వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆయన జర్నలిస్టులతో కలిసి ప్రజల, ప్రజాప్రతినిధుల మధ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వార్త" యాజమాన్యం, జర్నలిస్టుల బృందం చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అన్నారు. పాలకులు ఎవరున్నా ప్రజల పక్షాన, ప్రజల కొరకు, ప్రజల సంక్షేమంకై ఎప్పటికప్పుడు వార్తల ద్వారా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ చేస్తున్న కృషి ఆదర్శనీయమని బీర్ల ఐలయ్య అన్నారు. "వార్త" దినపత్రిక ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక ప్రజా సమస్యలు వెలుగులోకి వచ్చాయని బీర్ల ఐలయ్య గుర్తు చేశారు. యాజమాన్యానికి జర్నలిస్టులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా వార్త బ్యూరో పురుగుల మల్లేశం, భువనగిరి, యాదగిరిగుట్ట ,చౌటుప్పల్ ఆర్సి ఇంచార్జి లు ఆరు ముళ్ళ సుదర్శన్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,ఉప్పల రమేష్, జర్నలిస్టులు ఎమ్మే బాలరాజు, కుల్ల సిద్ధులు, పెండెం రవికుమార్, చామల మహేందర్ రెడ్డి, తాళ్లపాక మహేష్, ఎలిగేటి దీపక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించండి



*కారేపల్లి,ఆగస్టు22 ప్రభాతవార్త*

సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా అందరూ సహకరించాలని తులిస్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సపావట్ నాగులు నాయక్ అన్నారు. సింగరేణి మండల పర్యటనకు విచ్చేసినవైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ను శుక్రవారం కలిసి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.. అప్పాయిగూడెం గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల తరుపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.నాగులు నాయక్ వెంట గ్రామస్తులు ఈసం విష్ణు,ఎట్టి వెంకటేశ్వర్లు,వట్టం రామారావు,వట్టం సూర్యనారాయణ,కోరం వెంకటేశ్వర్లు ,సూరబాక జనార్దన్, నాలి ప్రశాంత్,పులసం లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



*కారేపల్లి... ఆగస్టు 22 ప్రభాతవా*

స్తింగరేణి మండలం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృషి తో మంజూరైన చెక్కులను కారేపల్లి లో శుక్రవారం కాంగ్రెస్ నేతలు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎంతోమందికి రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఖర్చులకోసం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తుందన్నారు అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య సీనియర్ నాయకులు జిల్లా వాణిజ్య ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, మైనారిటీ సెల్ నాయకులు తాజుద్దీన్, ఎస్సీ సెల్ నాయకులు మేదరి టోనీ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల సమస్యలు పట్టని ప్రభుత్వం

*కారేపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త:*



వ్యవసాయకూలీ సమస్యలు పట్టనట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం కారేపల్లిలో మండల అధ్యక్షులు యనమగండ్ల రవి అధ్యక్షన జరిగిన సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12 వేలు, మహిళలకు నెలకు రూ.2500 హామీలే తప్ప అమలుపై ప్రభుత్వం నోరెత్తటం లేదన్నారు. పేదలను ఆశలపల్లకి ఎక్కించిన కాంగ్రెస్ అవసరం తీరిన తర్వాత తెప్పతగలేసినట్లు వ్యవహరిస్తుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన దృష్ట్యా కనీస వేతనం పెంచాలన్నారు. కూలీల రేట్లపై వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈనెల 24న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సింగరేణి మండల మహాసభ ను భాగం రామనర్సయ్య భవన్ నిర్వహిస్తున్నట్లు దానిని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు పాసిన్నినాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ, కరకపల్లి రాయమల్లు, కే.ఉమావతి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరికి నివాళులర్పించిన టిడిపి నాయకులు



*గట్టుప్పల్,22ఆగష్టు,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలంలోని తెరటుపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కానుగుల యాదగిరి గురువారంనాడు స్వర్గస్తులయ్యారు.ఆయన మృతిపట్ల స్థానిక ప్రజలు,రాజకీయవర్గాలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.యాదగిరి పార్థీవదేహంపై పార్టీ జెండాకప్పి పుష్పగుచ్చాలు ఉంచి తెలుగుదేశంపార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గ్రామానికి విశేష సేవలు అందించిన యాదగిరి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర,మండల,గ్రామస్థాయి నేతలు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు ఉన్నారు.

## నివాళులర్పించిన కర్నాటి వెంకటేశం:

తెరటుపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కానుగుల యాదగిరి మరణించిన విషయం తెలుసుకున్న చండూరు మాజీ జెడ్పీటిసి సభ్యుడు కర్నాటి వెంకటేశం శుక్రవారం మృతుని నివాసానికి చేరకుని మృతదేహాన్నిసందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా తెరట్పల్లి మాజీ ఎంపిటిసి సభ్యుడు గొరిగె సత్తయ్య,మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం,పున్న కిషోర్,గుర్రం కొండయ్య,వెంకటయ్య,తదితర గ్రామ నాయకులు యాదగిరికి శ్రద్ధాంజలి ఘటించారు.

## చోరీలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్టు



*కొండమల్లేపల్లి,22ఆగష్టు,ప్రభాతవార్త:*

రాత్రి సమయాలలో తాళం వేసిన ఇళ్లలో చోరీకి పాల్పడుతున్న నిందితుడిని కొండమల్లేపల్లి పోలీసులు అరెస్టు చేశారు.దీనికి సంబంధించి శుక్రవారం విలేకరుల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు.ఈ నెల 18న కొండమల్లేపల్లి మండలం కుర్రోనితండాలోని కొర్రపట్టి దంజా అనే వ్యక్తి ఇంటితాళం పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు విచారణ చేపట్టినట్లు,ఈ క్రమంలో నిందితుడైన కొండమల్లేపల్లి మండలం,కొర్రోనితండాకు చెందిన కేతావత్ బద్యను పట్టుకుని విచారించగా, నేరం అంగీకరించినట్లు తెలిపారు.నిందితుడినుండి ఒక కెజి వెండి ఆభరణాలు,ఒక లక్ష,50వేలనగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.చాకచక్యంగా వ్యవహరించి కేసును చేధించిన సిఐ,ఎస్లతోపాటుసిబ్బందిని ఎస్పి శరత్చంద్రపవార్ అభినందించారు.

## కామేపల్లి ఎంపీ సెంటర్ లో ముస్తాబవుతున్న వినాయక మండపం

*కామేపల్లి,ఆగష్టు 22 ప్రభాత వార్త:*

మండల కేంద్రమైన కామేపల్లి లోని ఎంపీ సెంటర్ లో వినాయక చవితి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో,సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేందుకు గాను నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు తగి న ఏర్పాట్లు చేస్తున్నారు.38 వ, గణేష్ వార్షికోత్సవ వేడుకలనుపురస్కరించుకొని ఉత్సవాల నిర్వహించేందుకుగాను వినాయక మండపాన్ని అన్ని రంగాల్లో ముస్తాబు చేస్తున్నా రు.గత ఏడాది కంటే ఈ ఏడా ది ఘనంగా నిర్వహించేందుకు మండపం ఏర్పాటు పనులను ప్రారంభించడం జరిగిందని నిర్వాహక కమిటీ కన్వీనర్ మహంకాళి రామ నరసయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని శుక్రవారం వారు కోరారు.

## చండూరులో సంతమార్పిడి ప్రజలకు సౌకర్యం..

*చండూరు,22ఆగష్టు,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీలో శుక్రవారం జరిగే కూరగాయల సంతస్థల మార్పిడివల్ల ప్రజలకు కొంత సౌకర్యాన్ని కలిగించిందని చెప్పుకోవచ్చు.కొత్త ప్రదేశం,విస్తారంగా ఉండటం,రాకపోకలకు సౌలభ్యం కలగడంవల్ల కొనుగోలుదారులు,అమ్మకందారులు రెండువర్గాలవారికి అనుకూలంగా మారిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.అదేవిదంగా కూరగాయలు అమ్మే నిర్వాహకులు కూడా అంతపెద్దగా ఇబ్బందిలేదని వ్యక్తం చేశారు.స్థలం విస్తారందా ఉండటంవల్ల వాహనదారులకు కొనుగోలు నిర్వహించే వ్యక్తులకు సౌకర్యం బాగుంటుందని వారుతెలిపారు.మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం శుక్రవారం జరిగే కూరగాల సంతను పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వాగతిస్తే,సంతను ఇక్కడే నిర్వహిస్తామన్నారు.

## ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై చర్య తీసుకోవాలి

*మర్రిగూడ,22ఆగష్టు,ప్రభాతవార్త:*



ప్రభుత్వ నిధులను దుర్వినియోగపరిచినవారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు,చింతపల్లి మాజీ అధ్యక్షుడు మద్ది విఠల్రెడ్డి జిల్లా సంబంధిత అధికారులను కోరారు.శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఖుదాభక్షిపల్లి గ్రామంలో నకిలీ ఇంకుడుగుంతలను నిర్మించడంవల్ల లక్షకుపైగా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయ్యాయని అన్నారు.నామమాత్రంగా ఇంకుడుగుంతలను నిర్మించి పురవీధుల్లో నిరుపయోగంగా మారాయని,అంతర్గతరోడ్లలో మురికి వాడలుగామారి కంపు కొడుతున్నాయని,దాంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు.గ్రామంలో నెలకొన్న దుర్వాసనపట్ల ప్రజలు రోగాలబారిన పడ్డారని,వెంటనే పరిసరాలను పరిశీలించాలని,నిధుల దుర్వినియోగానికి పాల్పడినవారిపై కఠిన చర్యలు చేపట్టాలని మండల,జిల్లా స్థాయి అధికారులు తక్షణం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి నాయకులు



*మర్రిగూడ,22ఆగష్టు,ప్రభాతవార్త:*

భారతీయ జనతాపార్టీ చేపట్టిన అసెంబ్లీ ముట్టడిలో భాగంగా శుక్రవారం పోలీసులు మర్రిగూడ బిజెపినాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేదిలేదని, ఈ ఉద్యమాన్ని ఆపలేరని,కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామన్నారు.అరెస్టు అయినవారిలో బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్నాయక్, జిల్లా నాయకులు గ్యార గోపాల్,పందుల రాములుగౌడ్, జర యాదగిరి,మామిడి పరుశురామ్,పొనుగోటి మహేష్లు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*ములకలపల్లి, ఆగష్టు 22 ప్రభాతవార్త:*

ములకలపల్లి మండలం లో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ని పట్టుకున్నట్లు ఎస్సై మధు ప్రసాద్ తెలిపారు. సాయంత్రం 4 గంటలకు సమయంలో కంపగూడెం క్రాస్ రోడ్ వద్ద పోలీసు లు పెట్రోలింగ్ చేస్తుండగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ను డ్రైవర్ తో సహా పట్టుకొని ములకలపల్లి పిఎస్ లో కేసు నమోదు చేశారు.

## అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్.

*. తిరుమలాయపాలెం, ఆగష్టు 22(ప్రభాత వార్త)*

హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం,రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ యొక్క ఆగడాలు,నిరంకుశత్వానికీ వ్యతిరేకంగా పోరాడి అమరుడైనా తొలి పాత్రికేయుడు షోయబుల్లాఖాన్ అని బీరోలు సొసైటి ఛైర్మన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి అన్నారు.తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామంలో సుబ్లేడు మండల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం షోయబుల్లాఖాన్ 77వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.